నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 15, ఫిబ్రవరి 2023 16 పేజీలు






2లో...

## 21 నుండి యాదాద్రి బ్రహ్మోత్సవాలు

**-వివరాలు వెల్లడించిన ఈవో రామకృష్ణారావు**

యాదగిరిగుట్ట ప్రభాతవార్త :

యాదాద్రి శ్రీలక్ష్మినరసింహాస్వామి వారి ప్రధాన ఆలయం పునఃనిర్మాణం అనంతరం మొట్టమొదటి సారిగా ఈనెల 21వ తేదీన నరసింహాస్వామి వారికి వార్షిక బ్రహ్మోత్స వాలు ప్రారంభం కానున్నాయని ఇంచార్జ్ ఈవో రామకృష్ణారావు తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ .. 21వ తేదీ స్వస్తివాచనంతో ప్రారంభమై మార్చి 3వ



## ప్రభుత్వ భూములు..
# అన్యాక్రాంతం



ఉమ్మడి జిల్లాలో
521 ఆలయాలు
13,446 ఎకరాల
మాన్యం భూములు
2800 ఎకరాల
భూములు
అన్యాక్రాంతం!
చోద్యం చూస్తున్న
అధికారులు

**గుండాల, ప్రభాతవార్త :** ప్రాచీన వైభవం కలిగిన ఆలయాల భూములు దర్జాగా అన్యాక్రాంతమవుతున్నాయి. ఫలితంగా ఆలయాల అభివృద్ధికి ఆర్థిక వనరులు కరువవుతున్నాయి. దూప, దీప నైవేథ్యాలు సమర్పించే పూజారుల పోషణ కోసమే ఈ ఆలయాల పేరిట మాన్యం భూములను కేటాయించారు. ఉమ్మడి జిలా వ్యాప్తంగా వేలాది ఎకరాల దేవుడి మాన్యాలు అన్యాక్రాంతమవుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో 521 ఆలయాలు ఉండగా వాటి పరిధిలో సుమారుగా 13,446 ఎకరాల మాన్యం భూము లు ఉన్నాయి. ఇందులో యాదాద్రి భువనగిరి జిల్లాలో 161 ఆలయాలు ఉండగా 2,350 ఎకరాల మాన్యం ఉన్నాయి. సుమారుగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారుగా 2800 ఎకరాల భూములు అన్యాక్రాంతం అయినట్లు తెలుస్తుంది.

2 లో..



2 లో..

## నేటి నుంచి ఇంటర్..
# ప్రాక్టికల్స్

నడిగూడెం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

ఈ విద్యా సంవత్సరం జూన్‌లో ప్రారంభం కావడంతో సిలబస్‌ను సకాలంలో పూర్తి చేశారు. పరీక్షల సీజన్ ప్రారంభమైంది. విద్యార్థులు కూడా చదువులో నిమగ్నమై పరీక్షలు రాసేందుకు సమాయాత్తమయ్యారు. ముందుగా ఇంటర్ విద్యార్థుల ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం కానున్నందున సైన్స్ సబ్జెక్టుల లెక్చరర్లు విద్యార్థులకు ప్రయోగాలపై అవగాహన కల్పించారు. ప్రాక్టికల్స్ పరీక్షల్లో ప్రయోగాలు ఎలా చేయాలో లెక్చరర్లు చేసి చూపించారు. ఈ క్రమంలో విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షలకు హాజరయ్యేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ నెల 15 నుండి ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం సైన్స్, వృత్తి విద్యా కోర్సుల విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం



మూడు దశల్లో
పరీక్షల నిర్వహణ
సీఎస్, డీవో,
ఎగ్జామినర్స్
నియామకం
పకడ్బందీగా పరీక్షల
నిర్వహణకు చర్యలు



2లో...

## త్వరితగతిన పనులు పూర్తి చేయాలి: కలెక్టర్

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

మన ఊరు - మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభానికి సిద్దం చేయాలని జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి పేర్కొన్నారు.



## నేటి నుండి దేహదారుఢ్య పరీక్షలు

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ అభ్యర్థులకు నేటి నుండి స్థానిక మేకల అభినవ్ స్టేడియంలో దేహదారుఢ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ అపూర్వరావు తెలిపారు. మంగళవారం స్టేడియంలో అభ్యర్థులకు ట్రయల్ రన్ నిర్వహించారు.

2లో...

## మేళ్ళచెరువు జాతరకు వెయ్యి మంది పోలీసులు

- శాంతి భద్రతలకు ప్రతి ఒక్కరూ సహకరించాలి
- సూర్యాపేట జిల్లా ఎస్‌పి రాజేంద్రప్రసాద్

మేళ్ళచెరువు ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో మంగళవారం సూర్యాపేట జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ మహాశివరాత్రి శివపార్వతుల బ్రహ్మోత్స వములు తిరు నాళ్ల జాతర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఐదు రోజుల పాటు తిరునాళ్ల జాతర

2లో...

# ఆలయాల భూములు అన్యాక్రాంతం

(మొదటి పేజీ తరువాయి..)

యాదాద్రి భువనగిరి జిల్లాల్లో సుమారుగా 650 ఎకరాల భూములు అన్యాక్రాంతం అయినట్లు తెలుస్తుంది. గుండాల మండలంలోని సుద్దాలలో 54.12 ఎకరాలు, తుర్కలశాపురంలో 9.14 ఎకరాలు, అనతారంలో 0.30 గుంటలు,సీతారాంపురం గ్రామంలో 0.35 గుంటలు, మాసానిపల్లి గ్రామంలో 10.09 ఎకరాలు, వెల్మజాలలో 0.21 గుంటలు, బ్రాహ్మణపల్లి గ్రామంలో 26.05 ఎకరాల భూములు ఉన్నట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. గుండాల మండలంలోని వస్తాకొండూరు గ్రామంలోని పురాతనమైన రాజన్న ఆలయం ఉండేది. ఇక్కడ ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి మూలంగా ఈ పురాతనమైన ఆలయానికి చెందిన ఆనవాళ్ళ లేకుండా చేసిన పట్టించుకునే నాథుడే కరవయ్యారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎంతో ప్రాచీన ఆనవాళ్ళు కలిగిన రాజన్న గుడి ఆనవాళ్ళ లేకుండా చేశారన్న ఆరోపణలు సైతం లేకపోలేదు. ఇటీవల కొంత మంది రియల్ఎస్టేట్ వ్యాపారులు పురాతనమైన ఆలయాలకు చెందిన భూముల పై కన్నేసి దర్జాగా అన్యాక్రాంతం చేస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. మోత్కూరు మండలంలోని బుజిలాపురం గ్రామంలో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం పేరిట 7.17 ఎకరాల తరి, 30.08ఎకరాల ఖుష్కి భూములు ఉన్నాయి. ఇదే గ్రామంలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం పేరిట 0.13గుంటల తరి, 58.03ఎకరాల ఖుష్కి కలదు. ఈ ఆలయాల భూము లు ముశిపట్లలో ఉన్నాయి. ఈ భూములలో కొ ంతమంది భూస్వాములు ఆక్రమించు కున్నారన్న ఆరోపణలు సైతం లేకపోలేదు.దాచారం గ్రామంలో శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం పేరిట 46.18ఎకరాల భూములు ఉన్నాయి. ఈ భూములు మోత్కూరు మండలం పాటిమట్ల, మానాయికుంటతో పాటు ఇతర మండలల్లోని గ్రామాలైన అక్కెనపల్లి, గురజాల గ్రామాల్లో ఉన్నాయి. అలాగే అడ్డగూడురు మండలంలోని గట్టుసింగారంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి 0.30ఎకరాల తరి, 14.31ఎకరాల ఖుష్కి, హను మాన్ ఆలయానికి 50.02ఎకరాల ఖుష్కి, శివమహాదేవాస్వామి ఆలయం పేరిట 14.02ఎకరాల ఖుష్కి, పొడిచేడులో వెంకటేశ్వరస్వామి ఆలయం పేరిట 6.35ఎకరాల తరి, 13.05ఎకరాల ఖుష్కి, దాచారం మల్లన్న గుడి పేరిట 1.38ఎకరాల భూములు ఉన్నాయి.ఇంతటి విలువైన ఆలయాల భూములు వేలం పాట నిర్వహించి వచ్చే ఆదాయ వనరులతో ఆలయాల అభివృద్ధికి జీవం పోయాల్సిన ఎండోమెంట్ శాఖ అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నందునే ఆలయాల భూములు అన్యాక్రాంతమవుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి.. ఇప్పటికైనా జిల్లా దేవాదాయ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఆలయాల భూములు అన్యాక్రాంతం కాకుండా ఏమేరకు చర్యలు తీసుకుంటారో, గతంలో వైభవంగా విరజిల్లిన ఆలయాల మనుగడను తిరిగి ఎలా పునరుద్దరిస్తారో వేచి చూడాల్సిందే.

## నేటి నుండి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి..)

కానున్నాయి. ఈ మేరకు అధికారులు పకడ్బందీగా పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం చేశారు. సీఎస్, డీవో, డీఈసి సభ్యులు, ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఎగ్జామినర్స్‌ను నియమించారు. ఎగ్జామినర్స్ ఏ ఏ పరీక్షా కేంద్రాలకు వెళ్లి ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించాలో జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. జనరల్ విద్యార్థులకు భౌతిక, రసాయన, వృక్ష, జంతుశాస్త్రాలకు సంబంధించి ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. వృత్తి విద్యా కోర్సులైన ఎపిపి, ఈటి, ఏఈటి, ఎంఎల్‌టి, ఎంపిహెచ్‌డబ్ల్యు, ఓఎ కోర్సుల విద్యార్థులకు కూడా ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రోజు రెండు పూటలా ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. పరీక్ష ప్రారంభానికి అర గంట ముందు ఎగ్జామినర్స్‌కు ఓటిపి వస్తుంది. అనంతరం వారు ఇంటర్ పరీక్షల విభాగం లాగిన్ నుండి ప్రశ్నాపత్రాలను డౌన్‌లోడ్ చేసుకుని ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుంది. ఎంపిసి, బైపిసి విద్యార్థుల ప్రశ్నాపత్రం 30 మార్కులకు ఇస్తారు. వృత్తి విద్యా కోర్సుల విద్యార్థుల ప్రశ్నాపత్రం 50 మార్కులకు ఉంటుంది. ఉదయం పూట పరీక్ష పూర్తవగానే జవాబు పత్రాలను మూల్యాంకనం చేసి విద్యార్థులకు వచ్చిన మార్కులను వెంటనే ఇంటర్ పరీక్షల విభాగానికి ఆన్‌లైన్‌లో పోస్టు చేయాల్సి ఉంటుంది. సెకండ్ సెషన్‌లో కూడా పరీక్ష పూర్తవగానే వెంటనే మార్కులను ఆన్‌లైన్‌లో పోస్టు చేయాలి. పకడ్బందీగా పరీక్షల నిర్వహణకు ఈ నెల 13న డిఐఈవో కార్యాలయాల్లో సీఎస్, డీవో, డీఈసీ, ఫ్లయింగ్ స్క్వాడ్స్ సమావేశం నిర్వహించి సూచనలిచ్చారు. పరీక్షల నిర్వహణలో అనుసరించాల్సిన నియమ నిబంధనలు తెలియజేశారు. ఈ ఏడాది మూడు దశల్లో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. మొదటి విడత ఈ నెల 15 నుండి 20వ తేదీ వరకు, రెండవ విడత 21 నుండి 25 వరకు, మూడవ విడత 26 నుండి మార్చి 2 వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆయా పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు ఏ దశలో నిర్వహించాలో అధికారులు ముందుగానే నిర్ణయించి ఆయా కళాశాలల చీఫ్ సూపరింటెండెంట్‌లకు ఆదేశాలు జారీ చేశారు. సదరు ఆదేశాల మేరకు పరీక్షలను నిర్వహించాల్సి ఉంటుంది. ఎలాంటి అవతవకలకు పాల్పడినా అధికారులు చర్యలు తీసుకోనున్నారు. ప్రాక్టికల్ పరీక్షలు మార్చి 2న పూర్తి అవగానే థియరీ పరీక్షలు మార్చి 15 నుండి ప్రారంభం కానున్నాయి.

## అస్తి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలి: అదనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా

నల్లగొండ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఆర్థిక పరిపుష్టికి ఉపయోగపడే అస్తి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా ఆదేశించారు. మంగళవారం స్థానిక జిల్లా పరిపాలనాధికారి కార్యాలయంలో పంచాయతీరాజ్ ఈఈలు, ఎంపిడిఓలు, ఎంపిఒ, ఎపిఒలతో నిర్వహించిన సమావేశంలో వివిధ అభివృద్ధి పనులపై సమీక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీల్లో అస్తిపన్ను వసూళ్ళ, క్రీడాప్రాంగణాల ఏర్పాటు, సిసి రోడ్లు, నూతన గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం, పల్లె ప్రకృతి వనం, వననర్సరీలు, బృహత్ పల్లె ప్రగతి వనం, వనాల ఏర్పాటు, ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించడం తదితర అంశాలపై నిర్వహించిన సమావేశంలో ఆమె వారికి దిశానిర్దేశం చేశారు. నిర్దేశిత లక్ష్యాలను ఎంచుకొని నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలన్నారు. ఇంటి పన్నులతో పాటు గ్రంధాలయ పన్నులను విధిగా వసూలు చేయాలని, ప్రతి గ్రామంలో క్రీడాప్రాంగణ పనుల పర్యవేక్షణతో పాటు పనులను మొదలు కాని చోట, స్థల సేకరణ వెంటనే చేపట్టి అవసరమైన స్థలాలను పంచాయతీలకు అప్పగించేలా తహశీల్దార్లను ఆదేశించారు. నల్లగొండ,



మిర్యాలగూడ పంచాయతీరాజ్ డివిజన్‌ల్లో రూ.43.6కోట్ల అంచనాలతో 218 భవనాలు మంజూరు చేయగా వాటిలో 17 భవనాలు పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. నల్లగొండ డివిజన్‌లో రూ.11కోట్ల20లక్షల వ్యయంతో 56 భవనాలు మంజూరు చేయగా 14 భవనాలు పూర్తి అయినట్లు తెలిపారు. జిల్లాలో రూ.123.14కోట్ల అంచనా వ్యయంతో 731 గ్రామపంచాయతీల్లో 1198 పనులు మంజూరు చేయగా 293 పనులు గ్రౌండింగ్ చేసి 48 పూర్తి చేసినట్లు తెలిపారు. మన ఊరు-మనబడి -మన బస్తీ-మనబడి కార్యక్రమం కింద చేపట్టిన పనులను సంబంధిత ఎఇఇలు, ఆయా శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పనుల పురోగతిని సమీక్షించాలన్నారు. ఆర్థిక సంవత్సరం ముగింపుకు రెండు నెలలే సమయం ఉన్నందున నిర్ణీత లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి బిక్షపతి, జడ్‌పి ముఖ్యకార్యానిర్వాహణాధికారి ప్రేమ్‌కరణ్‌రెడ్డి , జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి, డిఆర్‌డిఓ కాళిందిని, వివిధ మండలాల అధికారులు పాల్గొన్నారు.

## మేళ్ళచెరువు జాతరకు వెయ్యి మంది పోలీసులు

(మొదటి పేజీ తరువాయి..)

కార్యక్రమాలలో లక్షలాది మంది భక్తులు పాల్గొనే ఈ బ్రహ్మోత్సవములలో శాంతి భద్రతలను పరిరక్షించేందుకు వెయ్యి మంది పోలీసులకు అప్పగిస్తున్నామని అన్నారు. శాంతి భద్రతలకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఐదు రోజుల కార్యక్రమాలలో అడుగడుగునా ప్రతి నిమిషం దైవభక్తి భావంతో ఉండాలని కళ్యాణ మహోత్సవములు,



బ్రహ్మోత్సవాల పవిత్రతను కాపాడాలని కోరారు. క్యూలైన్లను, ఎద్దుల పందెముల నిర్వహించు కోర్టును, రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల ఏర్పాటును, దుకాణముల ఏర్పాట్లకు కేటాయించిన స్థలమును, కళ్యాణ మండపమును, వాహన పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. స్వయంభు శివలింగమును దర్శించుకొని అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీని ఆలయ మర్యాదలతో సత్కరించారు. కార్యక్రమాలలో డీఎస్పీ వెంకటేశ్వర్‌రెడ్డి, సిఐ నాగదుర్గాప్రసాద్, ఎస్ఐ సురేష్ యాదవ్, సర్పంచ్ పందిళ్లపల్లి శంకర్‌రెడ్డి, చైర్మన్ వర్రా వెంకటరెడ్డి, కార్యనిర్వాహణ అధికారులు గుజ్జుల కొండారెడ్డి, ఇర్ల నారాయణరెడ్డి, కొంకపాక వెంకటేశ్వర‌శర్మ, శివవిష్ణు వర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండా రెడ్డి, లంకెల నర్సింహారెడ్డితోపాటు ధర్మకర్తలు, జాతర కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

## 21 నుండి యాదాద్రి బ్రహ్మోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి..)

తదేఈ అష్టోత్తర శతఘటాభిషేకంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని తెలిపారు. ఈ నెల 27న స్వామి వారి ఎదుర్కోలు, 28న కళ్యాణోత్సవం, మార్చి 1వ తేదీ రథోత్సవ కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. కొండపైన ఉత్తర మాడవీధిలో స్వామి వారి కళ్యాణోత్సవం రాత్రి 8 గంటలకు ప్రారంభవుతుందని టికెట్ వెల రూ.3వేలు చెల్లించాలని తెలిపారు. అందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డీసీపీ రాజేష్‌చంద్ర, ఏసీపీ కోట్ల నరసింహారెడ్డిలు ఏర్పాట్లు పరిశీలన చేశారు.

**-15 నుండి శివరాత్రి ఉత్సవాలు**

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రం యాదగిరి కొండపైన అనుబంధ ఆలయమైన శ్రీపర్వతవర్ధిని సమేత రామలింగేస్వామి స్వామి వారి ఆలయంలో ఈ నెల 15వ తేదీ నుండి ఆరు రజుల పాటు శివరాత్రి ఉత్సవములు జరగనున్నట్లు ఇంచార్జ్ ఈవో రామకృష్ణారెడ్డి తెలిపారు. వివరాలు తెలుపుతూ 15వ తేదీ బుధవారం స్వస్తివాచనంతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయని, 16వ తేదీ బేరి పూజ, దేవతాహ్వానం, అగ్ని ప్రతిష్ట, ధ్వజారోహణం, 17వ తేదీ శ్రీస్వామి వారి కళ్యాణోత్సవం, 18వ తేదీ అభిషేకములు, లింగధ్భవ కాలమున మహన్యాపపూర్వక శతరుద్రాభిషేకం 19వ తేదీ లక్షబిల్వార్చన రథోత్సవం, 20వ తేదీ పూర్ణాహుతి డోలోత్సవం, ఉత్సవ సమాప్తి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 17న కళ్యాణోత్సవంకు దంపతులకు రూ.516, లక్ష బిల్వార్చన సందర్భంగా రూ.516 రుసుము ఉంటుందని వివరించారు.

## త్వరితగతిన పనులు పూర్తి చేయాలి : కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి..)

మంగళవారం మండలంలోని ఆరెగూడెం, వట్టిమర్తి గ్రామాల్లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను ఆయన డిఇవో భిక్షపతితో కలిసి ఆయా పాఠశాలల్లో జరుగుతున్న పనులను మంగళవారం పరిశీలించారు. పనుల నాణ్యతలో ఎక్కడా రాజీపడకుండా పనులు అసంపూర్తిగా ఉండకుండా పూర్తి చేసి ఈ నెల 20న ఆరెగూడెంలో ప్రాథమికోన్నత పాఠశాలను, 21న వట్టిమర్తి ప్రాథమిక పాఠశాల ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. విద్యుత్, పెయింటింగ్, తాగు నీటి నల్లాలు, మరుగుదొడ్లు, సీలింగ్, ప్రహరీగోడ, గదుల్లో ఫ్లోరింగ్ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈజీఎస్ కింద చేపట్టిన కిచెన్ షెడ్, టాయిలెట్ పనులు 95 శాతం మిగిలిన పనులు తుది దశలో ఉన్నాయని పిఆర్ఎఈ శంకర్‌బాబు వివరించారు. పాఠశాల ఆవరణ, పరిసరాలను శుభ్రం చేసి మొక్కలు నాటాలని, మియవాక్ ఏర్పాటు చేయాలన్నారు. తరగతి గదుల్లో వెంటనే బ్లాక్ బోర్డులను బిగించాలన్నారు. కలెక్టర్ వెంట ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## నేటి నుండి ప్రారంభం కానున్న దేహదారుడ్య పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి..)

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేహదారుడ్య పరీక్షలకు వచ్చే అభ్యర్థులు హాల్‌టికెట్‌లో ఉన్న సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. మొదటగా వచ్చిన వారికి టోకెన్లు ఇచ్చి గేట్ నుండి లోపలికి పంపించనున్నట్లు తెలిపారు. గేట్ వద్ద ఉన్న అధికారులకు హాల్‌టికెట్ చూపించిన తరువాత వెరిఫికేషన్ చేసి తరువాత బయోమెట్రిక్ వేయించనున్నట్లు తెలిపారు. తరువాత రిస్ట్ బ్యాండ్ వేసి హోల్డింగ్ ఏరియాకు తరలించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రసాదరావు, డిఎస్పీలు నర్సింహారెడ్డి, వెంకటగిరి, సురేష్, సీఐలు, ఆర్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## హుండీ ఆదాయం 4.64 లక్షలు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీ శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానము లో స్వామి అమ్మవార్లకు భక్తులు సమర్పించిన కానుకల హుండీలను మంగళవారం స్వామి వారి మహామండపంలో నిర్వహించారు.మొత్తం 21 రోజులకు గాను భక్తులు అమ్మవారి



హుండీలో సమర్పించిన కానుకల ఆదాయం రూ.19,91,560/- కాగా స్వామి వారి హుండీలో సమర్పించిన కానుకల ఆదాయం రూ.24,56,100/- మొత్తం రూ.4,64,540/-లు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నవీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ దేవాదాయ శాఖ కార్యాలయ పరిశీలకురాలు ఎమ్.వెంకటలక్ష్మి , దేవస్థాన పర్యవేక్షకులు తిరుపతి రెడ్డి, ఆలయ ప్రధానార్చకులు పి.రామలింగేశ్వర శర్మ, నందిగామ శ్రీ దుర్గ శివసాయి సేవా సమితి సభ్యులు, బ్యాంక్ ఆఫ్ బరోడా సిబ్బంది మరియు దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయస్వామి ఆలయంలో అన్నదానం

*కోదాడ టౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*



పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఇటీవల ప్రతిష్టించిన అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండి స్వామి వారికి పంచామృతాభిషేకాలు, ఆకుపూజ, పుష్పాలంకరణ వంటి పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు కన్నుల పండుగగా నిర్వహించారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు, దాతలు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, కార్యదర్శి కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, అన్నదాతలు బత్తుల రుద్రయ్య, కోటమ్మ, పబ్బతి ముత్తారావు, నాగలక్ష్మి, మన్నెంపల్లి వెంకటేశ్వరరావు, వరలక్ష్మి, నాగుబండి మోహనరావు, ఇందిర, చుండూరి శ్రీధర్, ఉష, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ, అప్పారావు, వాసు, రామారావు, ఓవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కోతలు ఎత్తివేయాలని ధర్నా


*నడిగూడెం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*




తీవ్రమైన విద్యుత్ కోతలతో వరి పైర్లు ఎండిపోతున్నందున విద్యుత్ కోతలను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి 24 గంటలు విద్యుత్ ఇస్తున్నామని ప్రభుత్వం ప్రకటించుకోవడమే తప్ప అమలు జరగడం లేదన్నారు. పొట్ట దశలో ఉన్న వరి పైర్లు ఎండిపోయి రైతులు నష్టపోతున్నారన్నారు. మిరప, మామిడి తోటల పరిస్థితి కూడా అధ్వాన్నంగా తయారైందన్నారు. లైన్‌మెన్ బ్రహ్మాచారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, బీరవల్లి సుధాకర్‌రెడ్డి, రేఖ తిరపయ్య, మస్తాన్, పసుపులేటి వెంకటేశ్వర్లు, పిచ్చయ్య, భిక్షం, శ్రీను, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు ప్రధానం

*నడిగూడెం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*



జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో 8,9 తరగతుల ఇంగ్ ్లిష్ మీడియం విద్యార్థులకు ఆన్‌లైన్‌లో మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. గెలు పొందిన విద్యార్థులకు మంగళవారం కాంప్లెక్స్ ప్రధానోపాధా ్యయులు మైనం శోభన్‌బాబు బహమతులను ప్రధానం చేశారు. స్థానిక ఉన్నత పాఠశ్శాలకు చెందిన ఎం. దుష్యంత్ ప్రథమ బహుమతి, సిరిపురం ఉన్నత పాఠశాలకు చెందిన రేష్మ ద్వితీయ బహుమతి గెల్చుకున్నారు. బహుమతులను ప్రధానం చేసి వారిని అభినందించారు. పోటీల్లో రాణించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టాలెంట్ టెస్ట్ కోఆర్డినేటర్ షేక్ మిరాజుద్దీన్, ఇమామ్‌సాహెబ్, వేణు, నర్సి రెడ్డి, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ కోతలు నివారించాలని సిపిఎం ధర్నా

*మునగాల, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*



కరెంట్ కోతలు నివారించి వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి డిమాండ్ చేశారు. సిపిఎం, రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఎడిఈ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎడిఈ రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోరు, బావులకు 24 గంటలు కరెంట్ సరఫరా చేస్తామని ప్రభుత్వం పదే పదే చెబుతున్నప్పటికీ ఆచరణలో అది అమలు కావడం లేదన్నారు. హైవోల్టేజి, లోవోల్టేజి కారణంగా వ్యవసాయ బోర్లు, మోటార్లు కాలిపోతున్నాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ సైదా, బచ్చలకూర స్వరాజ్యం, మండవ వెంకటాద్రి, బట్టు నాగయ్య, ఆరె రామకృష్ణారెడ్డి, ఎలక జాన్‌రెడ్డి, మల్లారెడ్డి, ధర్మయ్య, వీరస్వామి, వీరబాబు, నందిగామ సైదులు, వట్టెపు చిన ్న సైదులు, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సిలో హెల్త్ మేళా

*అనంతగిరి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*



హెల్త్ మేళా కార్యక్రమంలో భాగంగా అనంతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సైకిల్ తొక్కడం, యోగా, ధ్యానం, జుంబా డ్యాన్స్, సాధారణ వ్యాయామం, మానసిక ఒత్తిడి నివారణకు డాక్టర్ రంజిత్‌కుమార్‌రెడ్డి ఆధ్వ ర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం, సాయంత్రం సమయంలో అరగంట పాటు సాధారణ వ్యాయామాలు చేసినట్లు అయితే మానసిక ఒత్తిడి దరిచేరకుండా ప్రశాంతంగా ఆరోగ్యంగా ఉండడంతో పాటు ఆయు: ప్రమాణాన్ని పెంచుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణారెడ్డి, ఎంపీవో జగదీష్, ఎంపిటిసి అనూష, కార్యదర్శి సునీత, హెచ్‌ఈవో ఉపేందర్, పిహెచ్‌ఎన్ కృష్ణవేణి, ఎంఎల్‌హెచ్‌పి స్వాతి, ఎఎన్‌ఎంలు నాగమణి, ఉమా, ఆశాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాలు

*నడిగూడెం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*

మండలంలోని కాగితరామచంద్రాపురం గ్రామంలో కంటి వెలుగు శిబిరం కొనసాగుతుంది. వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజలను చైతన్యపరచి శిబిరానికి తీసుకువచ్చి కంటి పరీక్షలు చేయిస్తున్నారు. గ్రామానికి చెందిన చాపల భిక్షం నడవలేని పరిస్థితుల్లో ఉండగా వైద్య సిబ్బంది సహాయంతో శిబిరానికి తీసుకువచ్చి పరీక్షలు చేయించారు. గ్రామంలో అర్హులందరినీ గుర్తించి పరీక్షలు చేయిస్తూ అవసరం ఉన్న వారికి కళ్లద్దాలను పంపిణీ చేస్తున్నారు. శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది గీత, మహేశ్వరి, శశిరేఖ తదితరులు పాల్గొన్నారు.



## అమలుకు నోచని ప్రభుత్వ హామీలు

*నడిగూడెం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని బిజెపి వాణిజ్య సెల్ జిల్లా కన్వీనర్ వంగవీటి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని కేశవాపురం గ్రామంలో ప్రజా గోస - బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా శక్తి కేంద్ర కార్నర్ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర ్బంగా ఆయన మాట్లాడుతూ ఎనిమిదేళ్ల టిఆర్ఎస్ పాలనలో రాష్ట్ర దివాళా తీసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాజ్ యోజన కింద నిధులు మంజూరు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం ఇతర పథకాలకు మళ్లించిందని ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. జరగబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపికి అవకాశం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మేకల నాగరాజు, మండల బిజెపి అధ్యక్షుడు దున్నా సతీష్, జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షుడు వంగాల పిచ్చయ్య, నాయకులు పరబ్రహ్మాచారి, లతీఫ్, శ్రీను, ఉపేందర్, సత్య నారాయణ, కృష్ణయ్య, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం బలోపేతానికి అందరూ కృషి చేయాలి

*కోదాడ రూరల్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*



మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో మంగళవారం పద్మశాలీ సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి, జిల్లా ఉపాధ్యక్షుడు నక్కా చంద్రం సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రం మాట్లాడుతూ నూతన బాడీతో పాటు కులస్తులు కలిసి సంఘం అభివృద్ధికి అన్ని వేళలా కృషి చేయాలన్నారు. నూతన బాడీ అందరికి అందుబాటులో ఉండి సంఘాన్ని ముందుకు నడుపుతూ మంచి పేరు సంపాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు దేవరశెట్టి శ్రీనివాసరావు, వనం వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా పున్నా సత్యనారాయణ, కోశాధికారిగా పొడుగు సీతారాములు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉండి స ంఘం బలోపేతానికి అన్ని వేళలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును విజయవంతం చేయాలి

*కోదాడ టౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలంతా విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోట చలం అన్నారు. మంగళవారం మున్సి పల్ పరిధిలోని 21వ వార్డులో ఎస్ఆర్ఎం పాఠశాల నందు నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముందు చూపుతో పెట్టిన ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ కలిసి విజయవంతం చేయాలని కోరారు. పట్టణాల్లో, గ్రామాల్లో కంటి చూపు సమస్యతో భాదపడే వారి భాదలు తీర్చేందుకు కంటి వెలుగు కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు దగ్గరుండి అన్ని వసతులు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, వీరేంద్రనాథ్, వేణు, విజయ్, మధుబాబు, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## తెరాస ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించేందుకు కార్నర్ సమావేశాలు

వలిగొండ, ప్రభాతవార్త :

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ప్రజాఘోష బిజేపీ భరోసా కార్నర్ మీటింగ్‌ను మంగళవారం మండల శక్తి కేంద్ర ఇంచార్జ్ బచ్చు శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక లలిత కలెక్షన్ దగ్గర సమావేశంను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా బిజేపీ జిల్లా ఉపాధ్యక్షులు చందా మహేందర్‌గుప్తా పాల్గొని మాట్లాడుతూ .. బిజేపీ పార్టీ గ్రామ గ్రామాన 11వేల శక్తి కేంద్రాల పరిధిలో ఈ సమావేశాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా టిఆర్ఎస్ నియంత పాలనకు వ్యతిరేకంగా ప్రజల్లోకి తీసుకోవడం కొరకు కార్నర్ సమావేశాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. తెలంగాణలో జరిగిన అబివృద్ధి ఏమైనా ఉందంటే రైతు ఆత్మహత్యలు, నిరుద్యోగలు ఆత్మహత్యలు, భూ నిర్వాసితుల ఆత్మహత్యలు, మహిళల మీద అరాచకాలలో తెలంగాణ ప్రథమ స్థానంలో ఉందని అన్నారు.



కేసిఆర్ ప్రకటించిన పథకాలు నీటి మూటలు గానే మిగిలిపోయాన్నారు. ఇటీవల ఏసీడీ రూపంలో విద్యుత్ ఛార్జీలు, బస్సు చార్జీలు, రిజిస్ట్రేషన్ వచ్చే కలుషిత నీరు త్రాగలేక ప్రజలు డబ్బులు పెట్టి ఆర్వో ప్లాంట్స్ దగ్గర మినరల్ వాటర్ తెచ్చుకుని తాగే పరిస్థితి వచ్చిందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బిజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు నాగేల్లి సుధాకర్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు దంతూరి సత్తయ్య, అసెంబ్లీ కో.ఆర్డినేటర్ రాచకొండ కృష్ణ, బూతన అధ్యక్షులు పిట్టల రాజు, అమరేందర్, బుంగమట్ల మహేష్, స్థానిక ఉపసర్పంచ్ మైసోల్ల మత్యగిరి, మండల ప్రధాన కార్యదర్శులు మారోజు అనిల్‌కుమార్, వెలినినేటి వెంకటేశ్, వట్టివల్లి సంతోష్, సీనియర్ నాయకులు సీలోజు శ్రీరాములు, కణతాల అశోక్‌రెడ్డి, బంధారపు రాములు, దేవనక అంజయ్య, మండల ఉపాధ్యక్షులు బోడిగ ఆనంద్, దయ్యాల వెంకటేశ్, ఓబీసీ మోర్చా మండల నాయకులు ఆవుల శ్రీనివాస్, నాగేల్లి పాండు, వెల్లంకి మురళి, ఎర్రబోలు జంగయ్య, సోలిపురం జనార్దన్‌రెడ్డి, బుంగమట్ల మహేష్, రాస శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలి

నడిగూడెం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన పేదలందరికీ 120 గజాల ఇంటి స్థలం ఇచ్చి నిర్మాణానికి రూ. 5 లక్షలు మంజూరు చేయాలన్నారు. చాలా ప్రాంతాల్లో డబుల్ బెడ్‌రూమ్‌లు ఇవ్వకపోవడంతో పేదలు ఇబ్బందులకు గురవు తున్నారన్నారు. ఈ కార్య క్రమంలో బెల్లంకొ ండ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ధ్వంసం అయిన బీటీ రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలి

వలిగొండ, ప్రభాతవార్త :

మండలంలోని వివిద గ్రామాలకు వెళ్ళే మార్గాలలో ధ్వంసం అయిన బీటీ రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అద్యక్షులు పల్లెర్ల సుధాకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి స్వగృహంలో నిర్వహించిన పాత్రికేయుల సమాచీవేశంలో ఆయన మాట్లాడుతూ .. ప్రతి పక్ష పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు సమస్యలను లేవనెత్తడం ఈ బీఆర్ఎస్ నాయకులకు మింగుడు పడడం లేదని మండి పడ్డారు. మండల కేంద్రం నుండి సుంకిశాల మీదుగా పులిగిల్ల వరకు మండల కేంద్రం నుండి వెల్వర్తి మీదుగా ఆరూర్ వరకు ఆరూర్ నుండి తుర్కపల్లి వరకు ధ్వంసం అయిన బీటీ రోడ్లకు మరమ్మత్తులు చేపట్టక బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిధులు మంజూరు అయ్యాయని గొప్పలు



చెబుతున్నారని ఎద్దేవా చేశారు. కానీ మరమ్మత్తులు ఎందుకు చేపట్టడం లేదని, కేంద్ర ప్రభుత్వ నిధులు ఎంఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు నిర్మిస్తారని, మహాత్మగాంధీ జాతీయ ఉపాధి పథకం కాంగ్రెస్ పార్టీ 2005లో ఈ పథకం హామీలులోకి తీసుకువచ్చారని, జీఎస్‌టీక ఎంఎన్ఆర్ఈజీఎస్ పథకం గురించి తెలియని వారు ఏదో గొప్పలకు పోవడం సరికాదని, ఇది కూడా తెలియకపోవడం వారికి అవివేకమని అన్నారు. గ్రామాలలో కుటుంపడ్డ అభివృద్ధి బిఆర్ఎస్ నాయకులకు కనిపించడం లేదా అని, ప్రతిపక్ష నాయకులు ధ్వంసం అయిన రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని కోరడంతో అధికార పక్షం నాయ కులు వారిని అవివేకులు అని అనడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. అభివృద్ధి కోరడం తప్పా అని ప్రశ్నించారు. అధి కారులు, అధికార పార్టీ ప్రతినిధులు వెంటనే స్పందించి ప్రయాణికుల సమస్యల పరిష్కారానికి బిటీ రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొండూరు సాయి, రాపోలు శ్రీనివాస్, మైసోళ్ళ ప్రవీణ్, మైసోళ్ళ వెంకటేశం, ఒతిని వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## భోజనశాల నిర్మాణానికి రూ. 50 వేలు విరాళం

నడిగూడెం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

స్థానిక శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో భోజనశాల నిర్మాణానికి గాను దాత ముందుకు వచ్చి విరాళం ప్రకటించారు. రిటైర్డ్ ఎంఈవో కట్టెకోల యాదగిరిరావు, పార్వతి దంపతులు రూ. 50 వేలు విరాళంగా అంద జేసినట్లు ట్రస్టు అధ్యక్షులు మండవ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్య, గౌరవ సలహాదారులు పసుపులేటి భిక్షం తెలిపారు. ఈ సందర్భంగా దాతను అభినందించారు. షిర్డి సాయిబాబా అనుగ్రహంతో ఎంతో మంది దాతలు ముందుకు వచ్చి విరాళం ప్రకటించడంతో భోజనశాల నిర్మాణం చేపట్టే అవకాశం కలిగిందన్నారు.

## ధరఖాస్తుల గడువు పొడిగింపు

మునగాల, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతిలో ప్రవేశానికి, 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు గల ఖాళీ సీట్ల ప్రవేశానికి ధరఖాస్తు గడువును ఫిబ్రవరి 22 వరకు పొడిగించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో ప్రవేశానికి ఏప్రిల్ 16న ఉదయం 10 గంటలకు, 7వ తరగతి నుండి 10వ తరగతి గల ఖాళీ సీట్లకు ఏప్రిల్ 16న మద్యాహ్నం 2 గంటలకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు ఈ నెల 22లోపు సదరు వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలన్నారు.

## ఆలేరులో కాషాయ జెండాను ఎగురవేస్తాం

### -బిజేపీ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్

గుండాల, ప్రభాతవార్త :



వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో ఆలేరు నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగురవేస్తామని బిజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మండలంలోని అంబాల గ్రామంలో శక్తి కేంద్ర ఇంచార్జ్ ఎర్రగొల్ల నర్సింహా అద్యక్షతన జరిగిన బిజేపీ భరోసా శక్తి కేంద్ర కార్నర్ సమావేశంలో ముఖ్యఅతిదిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరిస్తూ నిత్యం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న బిఆర్ఎస్ పార్టీకి వచ్చే అసెంబ్లీ ఎన్నికలు ప్రజలలో ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రైతులకు ఏకకాలంలో రుణమాఫీ నిధులను జమ చేయాలని, అర్హులైన వారందరికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్‌లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ గ్రామాన బిజేపీ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి బిజేపీ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు మరాఠి బీరప్ప, మండల ఉపాధ్యక్షులు వి.వెంకన్న, అంబాల బూత్ అధ్యక్షులు నర్రెముల బాలకృష్ణ, జోగు మల్లేష్, బిజేఎం ఆలేరు నియోజకవర్గ కన్వీనర్ పింగళి విజయ్‌రెడ్డి, మాజీ అద్యక్షుడు మదన్‌మోహన్‌రెడ్డి, రామారం బూత్ అధ్యక్షులు యాకన్న, తదితరులు పాల్గొన్నారు.

## గోకారం జాలు కాలువలో దివిస్ ఉచిత వైద్యశిభిరం

వలిగొండ, ప్రభాతవార్త :



వలిగొండ మండలంలోని గొకారం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ జాలుకాలువ గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలల్లో దివిస్ ల్యాబోరేటరీ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిభిరాలను సర్పంచ్‌లు తుర్కపల్లి మాదవి సురేందర్, మద్దెల సందీప్‌లు ప్రారంభించి మాట్లాడుతూ .. దివీస్ సౌజన్యంతో గ్రామాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు, సీసీ రోడ్లు, ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మించడంతో పాటు ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు షూ,నోట్‌బుక్స్, టై బెల్టు, హార్లిక్స్, బిస్కెట్స్ అందించడం జరుగుతుందని, దివిస్ ల్యాబో రేటరీస్ అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. మంగళవారం సుమారు 235 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తిరుపతిరెడ్డి, టి.సురేంద్ర, దివిస్ ప్రతినిధులు యస్.సాయికృష్ణ, జీ.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ గుడి నిర్మాణానికి సహకారం

వలిగొండ, ప్రభాతవార్త :

మండల పరిధిలోని వెలువర్తి గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు కోరిక మేరకు ముత్యాలమ్మ గుడి నిర్మాణానికి సహకరిస్తానని స్థానిక శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ కాలనీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు. అనంతరం గుడి నిర్మాణానికి సహకరించాల్సిందిగా కోరగా వెంటనే హామీ ఇచ్చినందుకు వారికి కాలనీవాసుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూచిల్ల సుధాకర్, కూచిమల్ల నాగేష్, కూచిమల్ల కుమారస్వామి, కుచిమల్ల భగవంత్, కూచిమల్ల మల్లేష్, కూచిమల్ల చంద్రమౌలి, కూచిమళ్ల గణేష్, కూచిమల్ల శ్రీకాంత్, కూచిమల్ల కృష్ణయ్య, కూచిమల్ల వీరయ్య, కూచిమల్ల అంజయ్య, కూచిమల్ల లక్ష్మయ్య, బండ్ల వెంకటేష్, కూచిమల్ల ఉపేందర్, కూచిమల్ల శేఖర్, కుసంగి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## హెల్త్‌క్యాంపును ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

మోత్కూరు, ప్రభాతవార్త :



మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారు ఏర్పాటు చేసిన హెల్త్‌క్యాంపును మోత్కూరు మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి, సావిత్రి మేఘారెడ్డి మంగళవారం ప్రారంభించారు. మల్లారెడ్డి నారాయణమల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నుండి వచ్చిన వైద్యులు రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందించడం జరిగింది. అవసరం ఉన్న వారికి వైద్యపరీక్షలు, టెస్టుల నిమిత్తం ఆసుపత్రి నుండి ఫ్రీ బస్సును ఏర్పాటు చేసి తరలించారు. ఇట్టి బస్సును మల్లారెడ్డి నారాయణ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో తీసుకెళ్ళారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సీ.శ్రీకాంత్, మున్సిపల్ వైస్ చైర్మన్ బల్లేపెల్లి వెంకటయ్య, వార్డు కౌన్సిలర్లు, కో.ఆప్షన్ సభ్యులు, హాస్పిటల్ సిబ్బంది, జే.ఓబుల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌టీపీలో చేరిన వేములకొండ మాజీ వార్డు మెంబర్ ఇంజమూరి లక్ష్మణ్

వలిగొండ, ప్రభాతవార్త :



వలిగొండ మండలం వేములకొండ గ్రామానికి చెందిన మాజీ వార్డు మెంబర్ ఇంజమూరి లక్ష్మణ్, సీఐటీయూ మాజీ డివిజన్ కార్యదర్శి కడిగల నర్సింహా, పార్టీ జిల్లా అధ్యక్షులు అతహర్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ అధినేత్రి వై.ఎస్.షర్మిల క్యాంపు కార్యాలయంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి సుపరిపాలన తిరిగి రావాలంటే షర్మిలమ్మ తోనే సాధ్యమని ఆమె చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులమై పార్టీలో చేరామని లక్ష్మణ్ తెలిపారు. జిల్లా అధ్యక్షులు అతహర్ సూచన మేరకు వలిగొండ మండలం లోని పార్టీని బలోపేతం చేస్తామని లక్ష్మణ్ అన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సుర్వి వెంకటేష్‌గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు రమేష్ పార్టీ నాయకులు సాయినివాస్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

మోత్కూరు, ప్రభాతవార్త :



మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన మహ్మద్‌జహంగీర్ ఇటీవల కిసరా అవుట్ రింగ్‌రోడ్డు వద్ద కారు ప్రమాదంలో మృతిచెందడంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వారి కుటుంబాన్ని మంగళవారం పరామర్శించి 22,500 ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు డా.జీ.లక్ష్మీనరసింహారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రగౌడ్, అవిశెట్టి అవినిమల్లు, కొప్పుల కరుణాకర్‌రెడ్డి, కారుపోతుల శ్రీనివాస్, పన్నాల శ్రీనివాసరెడ్డి, పద్దం నాగార్జునరెడ్డి, కారుపోతుల వెంకట్, ఎం.డీ.సమీర్, పొరుగుల యాదగిరి, శ్యామల ప్రకాష్‌రెడ్డి, బిల్లపాటి నరేష్‌రెడ్డి, ఎం.డీ.జాని, శ్రీనివాస్, అబ్బాసు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాగోష బిజెపి భరోసా కార్యక్రమం

తుర్కపల్లి, ప్రభాతవార్త :



తుర్కపల్లి మండలం గోపాల్‌పూర్ గ్రామంలో ప్రజాగోష బీజేపీ భరోసా కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ .. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని అన్నారు. రాబోయే కాలంలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవుల నరేందర్, మండల పార్టీ అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీనారాయణగౌడ్, శక్తి కేంద్రం ఇంచార్జ్ బొల్లు నరసింహయాదవ్, బూత్ అధ్యక్షులు పూలపెల్లి రాధాకృష్ణ, పులి బాలేష్, మైసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వాలంటీర్ నియామకానికి నగదు అందజేత

చిట్యాలరూరల్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:



చిట్యాల మండలం వనిపాకల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు కొరత ఉండటంతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు విద్యా వాలంటీర్‌ను నియామకానికి ఆ గ్రామానికి చెందిన డికేఆర్ ఫౌండేషన్ చైర్మన్ దూదిగామ కిరణ్‌కుమార్ తన వంతుగా రూ.20 వేలు నగదును సమకూర్చారు. ఈ నగదును ఆ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు దూదిగామ ఉపేందర్, అతని తల్లిదండ్రులు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కౌసల్యకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువు చెప్పే గురువులు లేకుంటే జీవితాలు అంధకారం అయ్యే పరిస్థితి ఉందన్నారు. విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించి, ముందు తరాలకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని కోరారు.

## వైభవంగా శేష వాహన సేవ

అర్వపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:



అర్వపల్లి శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శేష వాహన సేవ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి నీ శేష వాహనంపై ఉంచి పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, చిల్లంచర్ల విద్యాసాగర్, సర్పంచ్ బైరబోయిన సునీత, రామలింగయ్య, ఎంపీటీసీ కనుక పద్మశ్రీనివాస్, ఉపసర్పంచ్ ప్రభాకర్, కె. నరేష్, దేవాలయ జూనియర్ అసిస్టెంట్ పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, వంశ పారపర్య అర్చకులు విఖనసాచార్యులు, రాంబాబు అయ్యంగార్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

తుర్కపల్లి, ప్రభాతవార్త :



తుర్కపల్లి మండలం రాయోజీ నాయక్ తండాకు చెందిన ధనావత్ బిచ్చ తల్లి నిరాలి అనారోగ్యంతో మరణించింది. విషయం తెలుసుకున్న ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్, బీజేపీ రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్ మంగళవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో శత్రునాయక్, శంకర్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి బ్రహోత్సవాలలో ప్రత్యేకతలు ఇవే ...

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదాద్రి ప్రధానాలయంలో బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైదిక కమిటీ మాట్లాడుతూ .. ఈ నెల 21వ తేదీ నుండి వచ్చే నెల 3వ తారీఖు వరకు యాదాద్రి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని, ఈ నెల 21వ తేదీ ఉదయం 10 గంటలకు విశ్వక్సేన ఆరాధన, స్వస్తీవాచనం, రక్షాబంధనం, సాయంత్రం మృత్సంగ్రహణం, అంకురారోపణ, 22న ఉదయం 8 గంటలకు అగ్నిప్రతిష్ఠ, 11 గంటలకు ధ్వజారోహనం, సాయంత్రం 6.30 గంటలు భేరీపూజ, దేవతాహ్వానంహవనం, 23న ఉదయం అలంకార, వాహన సేవలకు శ్రీకారం చుడతారని, ఉదయం 9 గంటలకు మత్స్యావతార అలంకార సేవ, వేదపారాయణం, రాత్రి 7 గంటలకు శేషవాహన సేవ నిర్వహించబడునని తెలిపారు. 24న ఉదయం 9 గంటలకు వటపత్రశాయి అలంకార సేవ, రాత్రి 7 గంటలకు హంసవాహన సేవ, 25న ఉదయం 9 గంటలకు శ్రీకృష్ణాలంకార సేవ, రాత్రి 7 గంటలకు పొన్నవాహన సేవ, 26న ఉదయం 9 గంటలకు గోవర్ధనగిరి ధారి, అలంకార సేవ, రాత్రి 7 గంటలకు సింహావాహన అలంకార సేవ, 27న ఉదయం 9 గంటలకు జగన్మోహిని అలంకార సేవ, రాత్రి 9 గంటలకు అశ్వవాహన సేవ, అనంతరం స్వామి వారికి ఎదుర్కోలు ఉత్సవం జరుగునని తెలిపారు. 28న ఉదయం 9 గంటలకు శ్రీరామ అలంకార (హనుమంత వాహనం)సేవ, రాత్రి 8 గంటల నుండి గజవాహన సేవ,శ్రీస్వామి అమ్మవార్ల తిరుకళ్యాణోత్సవం, మార్చి 1వ తేదీన ఉదయం 9 గంటలకు గరుఢ వాహన సేవ, రాత్రి 7 గంటల నుండి దివ్యవిమాన రథోత్సవం, 2వ తేదీన ఉదయం 10.30 గంటలక మహా పూర్ణాహుతి చక్రతీర్థం, సాయంత్రం 6 గంటలకు శ్రీపుష్పయాగం, దేవతోద్వాసన, 3వ తేదీన ఉదయం 10 గంటలకు శ్రీస్వామి వారికి అష్టోత్తర శతఘటాభిషేకం, రాత్రి 9 గంటలకు శ్రీస్వామి వారి శృంగార డోలోత్సవంలో ఉత్సవాలు సమాప్తి అవుతారని వివరించారు. స్వామి వారి తిరుకళ్యాణోత్సవం రోజున ప్రభుత్వం తరుపున సీఎం కేసీఆర్ పట్టు వస్త్రాలు అందజేయనున్నారని అన్నారు. ఈ నెల 21వ తేదీ నుండి వచ్చే నెల 3వ తేదీ వరకు ఆలయంలో నిర్వహించే ఆర్జిత సేవలు, సుదర్శన నరసింహ హోమం, నిత్యకళ్యాణం, శాశ్వత బ్రహోత్సవాలను తాత్కాలికంగా రద్దు చేసినట్లు ఆలయ అదికారులు తెలిపారు.

## కామ్రేడ్ బొమ్మగాని ధర్మబిక్షం జయంతిని విజయవంతం చేయాలి

నూతనకల్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:

ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎంపీ కామ్రేడ్ బొమ్మగాని దర్మబిక్షం 101వ జయంతి ఘనంగా నిర్వహించాలని గీతపనివారాల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జిల్లా సహాయ కార్యదర్శి తొట్ల ప్రభాకర్ అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలోని విలేకరుల సామవేశంలో మాట్లాడుతూ మండల కేంద్రంలో నిర్వహించే జయంతి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

# రైతు ఆర్థిక అభివృద్ధి చెందాలంటే ఆయిల్‌పామ్ సాగు చేయాలి

## కంచర్ల రామకృష్ణారెడ్డి

**ఆలేరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**

రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే ఆయిల్‌పామ్ సాగు చేయాలని రాష్ట్ర ఆయిల్‌పామ్ చైర్మన్, బీఆర్‌ఎస్ పార్టీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం ఆలేరు మండల కేంద్రం కొలనుపాక గ్రామంలో రైతు కోట మధుకర్ వ్యవసాయ క్షేత్రంలో ఇటీవల 5 ఎకరాల్లో నాటినటువంటి ఆయిల్‌పామ్ తోటను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తుందన్నారు. వరికి, 



పత్తికి ప్రత్యేయంగా రైతులు ముందుకు వచ్చి ఆయిల్ పామ్ తోటలను పెంచాలన్నారు. ఆయిల్ పామ్ సాగుకు అనేక సబ్సిడీలు అందిస్తున్నారు. మొక్కలు ఎరువులు, డ్రిప్ లపైన రాయితీలను ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. రైతులు ఆయిల్‌పామ్ తోటలను సాగు చేయాలని విజ్ఞప్తి చేశారు. త్వరలో రైతులకు పెద్దఎత్తున అవగాహన కార్య క్రమం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీఏసీ ఎస్ చైర్మన్ మొగులగాని మల్లేష్, కొలనుపాక గ్రామ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్‌యాదవ్, సింగల్ విండో డైరెక్టర్ ఆరె మల్లేషం, ఆంజనేయులు అధికారులు రాజశేఖర్‌రెడ్డి, సైదులు, కమాలకర్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి ఆత్మీయ సభను విజయవంతం చేయాలి: ఉప్పల్ రెడ్డి

**మోతె, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**

రెడ్డి ఆత్మీయ సభను విజయవంతం చేయాలని రెడ్డి జాగృతి తెలంగాణ అధ్యక్షులు ఎడ్ల ఉప్పల్‌రెడ్డి, జాగృతి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు నర్సి రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో రెడ్డి ఆత్మీయ సభ గోడపత్రికను విడుదల చేశారు. ఈ నెల 26న సూర్యాపేటలో ఎస్వీ ఫంక్షన్ మాల్ ఏనుబాముల రోడ్డు నందు జరిగే రెడ్ల ఆత్మీయ సభను మండలంలోని రెడ్లు అందరు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి జాగృతి సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు ఎడవెల్లి రంగారెడ్డి, రెడ్డి జాగృతి పెన్‌పహాడ్ మండల అధ్యక్షులు గార్లపాటి లింగారెడ్డి, యానాల ప్రతాప్‌రెడ్డి, మోతె గ్రామ సర్పంచ్ నెట్టు అలివేలమ్మ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు 24 గంటల విద్యుత్ అందించాలంటూ సబ్ స్టేషన్ ముందు ధర్నా

**ఆత్మకూర్‌ఎస్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**




అప్రకటిత కరెంట్ కోతను నివారించి రైతులకు 24 గంటల విద్యుత్ వ్యవసాయానికి అందించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి దండా వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆత్మకూర్ ఎస్ సబ్ స్టేషన్ ముందు రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కరెంట్ కోతలను నివారించి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఉచితంగా 24 గంటలు కరెంట్ ఇస్తానని చెప్పి నేటికి ఆ వాగ్దానాన్ని అమలు చేయలేకపోతుందని విమర్శించారు. జిల్లా వ్యాప్తంగా యాసంగి వరి నాట్లు విస్తారంగా చేశారన్నారు. కరెంట్ కోతతో ఎక్కడికక్కడ నీరు లేక ఎండిపోతుందని దీని వలన రైతులకు నష్టం వాటిల్లుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమీటీ సభ్యులు అవిరే అప్పయ్య, మండల అధ్యక్ష కార్యదర్శులు సోమిరెడ్డి దామోదర్‌రెడ్డి, దండ శ్రీనివాస్‌రెడ్డి, విజయ్‌రెడ్డి, ఎరుకల నాగరాజు, యాతాకుల మల్లయ్య, పాల్గొన్నారు.

# తపాలాశాఖకు ప్రజల నుండి విశేష ఆదరణ

## సూర్యాపేట సూపరిడెంట్ వి. వెంకటేశ్వర్లు

**పెన్‌పహాడ్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**



తపాలా శాఖకు ప్రజల నుండి విశేష ఆదరణ లభిస్తుందని తపాలాశాఖ సూర్యాపేట డివిజన్ సూపరిడెంట్ వడ్లమూడి వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. దేశంలోని పోస్టాఫీసుల్లో ఈ నెలలో దాదాపు 11 లక్షల సుకన్య సమృద్ధి ఖాతాలు తెరుచుకున్నాయని, ఇందులో తెలంగాణ నుంచి 32,106 ఖాతాలు, ఆంధ్రప్రదేశ్ నుండి 54,574 నమోదయ్యాయని తెలిపారు. పదేళ్ల లోపు వయసు గల ఆడపిల్లల తల్లిదండ్రులు సుకన్య సమృద్ధి యోజన అకౌంట్లు, ఎవరైనా డబ్బులు పొదుపు చేసేందుకు ఉపయోగపడుంతుంది, అదే విధంగా తపాలా భీమా అకౌంట్లు తెరచి లబ్ధిపొందాలని ఆయన సూచించారు. ఈ నెల 20 నుండి 25 వరకు పీఓఎస్బీ మహామేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ మేళాను గ్రామీణ తపాలా ఉద్యోగులు విజవంతం చేయాలని కోరారు.

# బీజేపీ బలోపేతం కోసం కృషి చేయాలి

**ఆలేరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**




భారతీయ జనతా పార్టీ భువనగిరి పట్టణ, కార్నర్ మీటింగ్లఓ భాగంగా శక్తి కేంద్ర ఇంచార్జి జుల శ్రీదర్ ఆధ్వర్యంలో ప్రజాగోష బీజేపీ భరోసా కార్యక్రమం 178,189,190 బూతులలో బీజేపీ రాష్ట్ర నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ బూత్ ఇంచార్జిలు నరేంద్ర మోడీ చేపట్టిన సంక్షేమ పథకాలు గడపగడపకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, పట్టన అధ్యక్షులు బడుగు జహంగీర్, ప్రధాన కార్యదర్శి పులిపాలుపుల మహేష్, బందెల సుభాష్, ఐలి సందీప్, హరి కృష్ణ, కల్లెం రాజు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**అర్వపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కంటికి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నర్సయ్యయాదవ్, జడ్పిటీసీ దావుల వీరప్రసాద్ యాదవులు కోరారు. మంగళవారం కేంద్రంలో రెండో విడత కంటి వెలుగు కార్య క్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ స్వ రాష్ట్రంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, దృష్టిలో ప్రజ లందరూ సుఖసంతోషాలతో జీవించాలని, దృష్టిలోప ఉన్న వారి జీవితాలలో వెలుగులు నింపడానికి చేపట్టిన బృహత్తర కార్యక్రమం కంటి వెలుగు కార్యక్రమాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దబ్బేటి జ్యోతి రాణి, ఎంపీటీసీ బొడ్డు భద్రమ్మ, రామలింగయ్య, కంటి వెలుగు డాక్టర్ మణి రత్నం, సిహెచ్ఓ చరణ్, వీరయ్య, సురేష్, నాయకులు, కార్యకర్తలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి బ్రూక్ ఫీల్ట్ సంస్థ సహకారం అభినందనీయం

**మోతె, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**




పాఠశాల అభివృద్ధికి బ్రూక్ ఫీల్డ్ సంస్థ వారు అందిస్తున్న సహకారం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిఎల్‌ఎన్ చారి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నామవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం ఆదునికంగా గ్రంథాలయ భవనం, డిజిటల్ క్లాస్ రూమ్‌లను బ్రూక్ పీల్డ్ సంస్థ మేనేజర్ పూజా టాండర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానానికి చేరుకోవాలన్నారు. పాఠశాలకు సంస్థ వారు చేయూతనియడం పట్ల గ్రామస్తులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ సభ్యులను పాఠశాల సిబ్బంది శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎనలిస్ట్ బుశ్రా షేక్, నెహజలన్, పీఐఎల్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ దివాకర్, చీప్ జనరల్ మేనేజర్ అంకుర్ మల్లిక్, జనరల్ మేనేజర్ పివీఎస్ కిషోర్, సర్పంచ్ తండు యాదమ్మ, మల్సూర్, ఎస్‌ఎంసీ చైర్మన్ వీరబోయిన నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్‌లో సైన్స్ టాలెంట్ టెస్ట్

**ఆత్మకూర్‌ఎస్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**



ఈ నెల 28న సివి రామన్ జయంతిని పురస్కరించుకొని ఆన్లైన్‌లో టాలెంట్ టెస్ట పరీక్షలను ఎంఈఓ దారసింగ్ మండల కేంద్రంలో మంగళ వారం ప్రారంభించారు. మండలంలోని అన్ని పాఠశాల నుండి 23 మంది విద్యార్థులు ఆన్లైన్ పరీక్షల్లో పాల్గొనగా 4గురు విద్యార్థులు ఎంపికయ్యారు. మండల స్థాయిలో నేడు ఎంపికైన టి వినిషా, రాంచరణ్, కె చరణ్, దీపికలు జిల్లా స్థాయిలో ఈ నెల 21న జరిగే ఎగ్జామ్స్‌కి హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డి. శంకర్ నాయక్, ఎన్. రంగాచారి, సైన్స్ ఉపాధ్యాయులు, కె. సుదర్శన్‌రెడ్డి, వి. శ్రీనివాస్, పి. ఝాన్సీ, సుభాని, రమాకాంత్‌లు పాల్గొన్నారు.

# ఆత్మకూర్‌లో దిగ్విజయంగా ముగిసిన కంటి వెలుగు కార్యక్రమం

**ఆత్మకూర్‌ఎస్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆద్వర్యంలో 19 రోజులుగా కొనసాగిన కంటి వెలుగు కార్యక్రమం మంగళవారం తో దిగ్విజయంగా ముగిసింది. కంటి వెలుగు కార్యక్రమం సందర్భంగా 2000 మందికి పైగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. 119 మందికి దగ్గర చూపు మందగించిన వారికి కళ్లజోడులను ప్రభుత్వం ఉచితంగా అందించింది మరికొంతమందికి దూరం చూపు మందగించిన వారికి కళ్లజోళ్లను ఆర్డర్ పెట్టడం జరిగిందని కళ్లకు నీరు కావడం కంటికి శుక్లాలు రావడం వంటి పరీక్షలు నిర్వహించి వారికి తగు సూచనలు చేయడం జరిగింది. ఈ కంటి వెలుగు కార్యక్రమం ద్వారా పేదలకు చూపు దానం చేసిన ప్రభుత్వానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు సిబ్బందితోపాటు స్థానిక మండల కేంద్ర సిబ్బంది సూపర్‌వైజర్ శ్యాం సుందర్, ఏఎన్‌ఎంలు గంపల అన్నపూర్ణ జంపాల అన్నపూర్ణ ఆశ వర్కర్ నిర్మల తమ సేవలను అందించారు.



# లీకేజీలు లేకుండా ప్రతి ఇంటికి మంచినీరు అందాలి

*హుజూర్‌నగర్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు అందే విధంగా చూడాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గస్థాయి కార్యక్రమంలో మిషన్ భగీరథ నీటి సరఫరా అధికారులతో మండలవారీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటికి మంచినీరు అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. సదుద్దేశ్యంతో ఏర్పాటు చేసిన ఇటువంటి మంచి కార్యక్రమాన్ని వంద శాతం లక్ష్యాలను మిషన్ భగీరథ అధికారులు సాధించాలన్నారు. ప్రతి ఇంటికి మంచినీరు అందించేలా క్షేత్రస్థాయిలో కార్యక్రమాలు ఉండాలని అధికారులను ఆదేశించారు. లీకేజీలు ఉన్నచోట మరమ్మతులు, నూతన పైపులైన్‌ల ఏర్పాటు, ఎక్కడ కూడా లీకేజీలు



జరగకుండా ప్రతిఇంటికి మంచినీరు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఇంజనీర్ ఇన్ ఛీఫ్ కృపాకర్‌రెడ్డి, ఎస్ఈ, ఈఈలు, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

## తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం..

**- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*

సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలు దేశానికి ఆదర్శమని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి కొనియాడారు. పట్టణంలోని 17వ వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్‌జక్కుల నాగేశ్వరరావులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హుజూర్‌నగర్ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తుంటే ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తన అనుచరులతో కేసులు వేయించి అభివృద్ధికి అడ్డు పడుతున్నారనా న్నరని విమర్శించారు. అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న హుజూర్‌నగర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు యరగాని గురవయ్యగౌడ్, కొమ్ముల శ్రీను, జక్కుల సాంబయ్య, ఒరుగంటి నాగేశ్వరరావు, సౌజన్య, మంజుల, హరిబాబు,



మంగమ్మ, రామ్‌గోపి, సతీష్, అస్మానజీర్, గంగరాజు, ఉపేంద్ర, గురవయ్య, ఎల్ఎన్.రావు, విజయ్‌భాస్కర్, విజయ, త్రివేణి, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, ఎరగాని శ్రీనివాస్‌రావు, శ్రీకాంత్, హరికృష్ణ, రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

*మఠంపల్లి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*

అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలకేంద్రంలో చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మఠంపల్లికి చెందిన తిరుమలరెడ్డి రాజారెడ్డి (54) గత రెండు సంవత్సరాల క్రితం అతని భార్యతో కుటుంబ తగాదాలు రావడంతో భార్య భర్తలు విడిపోయి రాజారెడ్డి ఒంటరిగా ఉంటున్నాడు. ఈ క్రమంలో మద్యానికి బానిసై ప్రతిరోజు మద్యం సేవిస్తూ ఇంటిలోనే ఉంటున్నాడు. నాలుగు రోజుల క్రితం నుండి తలుపులు వేసి ఉండటంతో ఇంటిలో కిరాయికి ఉండేవారు ఊరికి వెళ్లి ఉంటాడని భావించారు. మంగళవారం ఉదయం అతని గదిలో నుండి దుర్వాసన వస్తుండటంతో గమనించిన అతని మేనల్లుడు గాలి పూజిత్‌రెడ్డి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని తలుపులు పగలకొట్టి చూడగా బెడ్‌పై శవమై పడి ఉన్నాడు. శవాన్ని పరిశీలించగా నాలుగు రోజుల క్రితమే మృతి చెంది ఉంటాడని అనుమానం వ్యక్తం చేశారు. మృతదేహానికి ఇంటి వద్దనే పోస్టుమార్టం నిర్వహించారు. పూజిత్‌రెడ్డి ఫిర్యాదు మేరకు



కేసు నమోదు చేసుకొని దరాయ్యప్తు చేస్తున్నారు.

## ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన కారు

**- ఒకరు మృతి, పలువురికి గాయాలు**

*మఠంపల్లి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*



ఆగి ఉన్న లారీని ఢీ కొట్టడంతో ఒక వ్యక్తి మృతిచెందగా ఒకరికి గాయాలైన సంఘటన మంగళవారం మండలంలోని మట్టపల్లి వద్ద చోటు చేసుకుంది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దీనికి సంబందించి ఏపి10బిడి8286 నెంబర్ గల కారులో గురజాల గ్రామానికి చెందిన మార్గపూడి ప్రసాద్, గొర్రెపాటి శ్రీనివాస రావు, సట్టు నాగేశ్వరరావు కలిసి గురజాల నుండి నందిగామ వైపు వెళుతుండగా మార్గమద్యలో మట్టపల్లి గ్రామం వద్ద కృష్ణానది బ్రిడ్జి దాటగానే ప్రసాద్ అతివేగంగా కారు నడుపుతూ ఆగి ఉన్న లారీని రాంగ్‌రూట్‌లో వెళ్లి ఢీకొట్టడంతో కారులో కూర్చున శ్రీనివాసరావు బలమైన గాయాలతో అక్కడికక్కడే మృతిచెందాడు. కారు నడుపుతున్న ప్రసాద్‌కు, నాగేశ్వరరావుకు తీవ్రమైన గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం ఆస్పత్రికి తరలించారు. మృతుని కుమారుడు గొర్రెపాటి జగదీష్‌బాబు ఫిర్యాదు మేరకు మఠంపల్లిఎస్ఐ ఇరుగు రవి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయా చార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## యాదాద్రి హుండీ ఆదాయం రూ.1.83 కోట్లు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



శ్రీయాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి 21 రోజుల హుండీ ఆదాయం రూ.1,83,39,667లు వచ్చినట్లు ఆలయ ఈవో రామకృష్ణారావు తెలిపారు. మంగళవారం హుండీ ఆదాయాన్ని లెక్కించారు. మిశ్రమ బంగారం 128 గ్రామాలు, మిశ్రమ వెండి 3,200ల గ్రాములు వచ్చిందని తెలిపారు. అదేవిధంగా విదేశీ రూపాయలు అధికంగా వచ్చాయని, వాటిలో అమెరికా 2079 డాలర్లు, యూఏఈ 25 ధిరామ్స్, ఆస్ట్రేలియా 240 డాలర్స్, కెనడా 140 డాలర్స్, ఒమాన్ 5 1/2 రియాల్, మలేషియా -50 రింగిట్సు, కువైట్ 20 ధినార్స్, న్యూజిల్యాండ్ 90 డాలర్స్, బెహరీన్ -1/2 ధినార్స్, సుడాన్ -5ఫౌండ్స్, క్వార్టర్ -22 రియాల్స్ భక్తుల మొక్కుల కానుకల ద్వారా వచ్చినట్లు వివరించారు.

## ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత ప్రత్యేక చొరవతో సోలార్ విద్యుత్ మెటీరియల్ మంజూరు

*రాజాపేట, ప్రభాతవార్త ::*



రాజాపేట మండలం రఘునాథపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి ప్రత్యేక చొరవతో సుమారు రూ.6లక్షల విలువైన సోలార్ విద్యుత్ మెటిరియల్ మంజూరు అయ్యింది. ఈ సందర్భంగా సర్పంచ్ గాడిపెళ్ళి శ్రావణ్‌కుమార్, ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీతమహేందర్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం నుండి స్కూల్లో సోలార్ విద్యుత్ ప్రారంభమవుతుందని తెలిపారు.

## మండలంలో ఆరోగ్యం మేళ కార్యక్రమం

*తుర్కపల్లి, ప్రభాతవార్త :*

తుర్కపల్లి మండలం మాదాపురం పల్లెపహాడ్ వీరారెడ్డిపల్లి వేల్పుపల్లి దత్తాయపల్లి గ్రామాలలో మంగళవారం ఆరోగ్య మేళ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ .. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బీపీ, షుగర్, క్యాన్సర్ వంటి వాటిని పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు వెన్నుకూడి రామ్మోహన్‌శర్మ, సోక్కుల మోహన్‌రెడ్డి, జక్కుల శ్రీవాణి, వెంకటేష్, యాదవ్, డాక్టర్ మౌనిక, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, పీహెచ్‌సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నైతిక విలువలు పెంచుకోవాలి

**......పాశం రామ్‌రెడ్డి**

*తిప్పర్తి,14ఫిబ్రవరి,ప్రభాతవార్త:*




విద్యార్థులు నైతిక విలువలు పెంచుకోవాలని నల్లగొండ జిల్లా పరిషత్ ఫ్లోర్‌లీడర్ పాశం రామ్‌రెడ్డిఅన్నారు. మంగళవారం తిప్పర్తి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో ఇంటర్మీడియట్ విద్యార్థులఫేర్వెల్ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ నేటి కాలంలో సామాజిక విలువలు తగ్గిపోతున్నాయని, విదార్థులు నైతిక విలువలు పెంచుకోవాలని సూచించారు. అనంతరం ఇంటర్మీడియట్ విద్యార్థులతో కలిసి ఫోటోలోదిగారు. పాఠశాలలో ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రొట్టెల రమేష్; మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నరహరి, మాజి సర్పంచ్ జాకటి మోష, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాజ్‌కుమార్, జగదీష్, ఆషిక్, బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టిగా సోమప్ప జాతరను జయప్రదం చేయాలి

**- తహసిల్దార్ సరిత**

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*



అన్ని శాఖల సిబ్బంది, ఆలయ కమిటీ, ప్రజాప్రతినిధులు సమిష్టి కృషితో నేరేడుచర్ల మండలంలోని సోమప్ప దేవాలయంలో ఈనెల 16 నుండి 20 వరకు నిర్వహించే మహాశివరాత్రి జాతరను జయప్రదం చేయాలని నేరేడు చర్లమండల తహసిల్దార్ వి.సరిత కోరారు. మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సోమప్ప జాతర విజయవంతం కోసం నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ జాతర సందర్భంగా ఆలయపరిసర ప్రాంతం పరిశుభ్రంగా ఉంచడం కోసం 20మంది పారిశుద్ధ్య కార్మికులను, 10 మంది పంచాయితీ కార్య దర్శులను నియమిస్తున్నట్లు ఎంపీవో శంకరయ్య తెలిపారు. భక్తులు సులభంగా దర్శనం చేసుకునే విధంగా క్యూలైన్లు, పార్కింగ్ స్థలాలు ఏర్పాటుతో పాటు ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నంకాకుండా బూర్గులతండా నుండి ఆలయం వరకు భక్తులు దర్శనానికి వెళ్లే విధంగా, దర్శనం అనంతరం ఆలయం నుండి సోమారం మీదుగా ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నట్లు, భద్రతా ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని ఎస్ఐ నవీన్‌కుమార్ పేర్కొ నా న్నరు. పెంచికల్‌దిన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో రాత్రి పగలు ప్రత్యేక వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు, 108 వాహనాన్ని అందుబాటులో ఉంచుతున్నట్లు వైద్యాధికారి సీతామహాలక్ష్మి తెలిపారు. సోమప్ప ఆలయ అభివృద్ధి కమిటి చైర్ మన్ రాచకొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు, క్యూలైన్లు పకడ్బందీగా నిర్మించి ఎండవేడిమి తగలకుండా షామి యానాలు వేస్తున్నట్లు, హుజూర్ నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి సహ కారంతో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని, ఆలయ ఆవరణలో భక్తులునేరుగా అభిషేకం చేసుకునే విధంగా 6 శివలింగాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాసవి వనితాక్లబ్, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో తాగు నీరు, మజ్జిగ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రెవిన్యూ, విద్యుత్, నీటిపారుదల అధికా రులు సేవలందించనున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో దేవాదాయశాఖ పర్యవేక్షణ అధికారి మృత్యుంజయశా స్త్రి, ఎక్సైజ్ సిఐ నాగార్జునరెడ్డి, ఆర్ఐ ప్రవీణ్‌కుమార్, ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాసశాస్త్రి, బూర్గుల తండా సర్పంచ్ మాలోతు రోజా నాగు నాయక్, ఎంపీవో విజయకుమారి తదితరులు పాల్గొనా న్నరు.

# ఆలయ చైర్మన్‌గా వర్రా వెంకటరెడ్డి

*మేళ్ళచెరువు ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలో మంగళవారం జరిగిన ధర్మకర్తల సమావేశంలో ఆలయ చైర్మన్‌గా వర్రా వెంకటరెడ్డిని ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అందరి సహకారంతో పవిత్ర దేవాలయంను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ సమా వేశంలో ధర్మకర్తలు చినపంగు అశోక్, వారం బసవయ్య, పిండిగ రమణ, ప్రసాద్, కాకునూరు సైదిరెడ్డి, తోడేటిలింగయ్య, దోదిపర్తి నర్సింహారావు, పోలోజు సీతారామాచారి, బుగ్గారపు గురుస్వామి, బోగాల శివారెడ్డి, వాగంరెడ్డి శ్రీనివాసరెడ్డి, బత్తుల వీరబాబు, బుస్సా సైదులురామారావు, కందుల వీరారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మపాల్గొన్నారు.

# పార్టీ కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే

*హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*



మండలంలోని బూరుగడ్డ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త, రైతు సమన్వయ సమితి గ్రామశాఖ అధ్యక్షు డు మాద్గుల పరుశురాం అనా రోగ్యంతో ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న అతడిని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకునా న్నరు. ఈ కార్య క్రమంలో మార్కె ట్ కమిటి చైర్మన్ కడియం వెంకటరెడ్డి, జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్ షేక్ సలీమారంజాన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యులకు అందుబాటులో కేంద్ర పథకాలు

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు**

**బొబ్బా భాగ్యరెడ్డి**

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సామాన్యులకు ప్రభుత్వం అందుబాటులో ఉండేవిధంగా పథకాలు అమలు చేస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి అన్నారు. ఆయన నేరేడుచర్లలో శక్తి కేంద్రాల ఇన్ట్రీట్‌కార న్ సమావేశ ంలో ఆయన మాట్లాడుతూ కేంద్రం గ్యాస్ ధర పెంచుతుందని అభాండాలు వేస్తూ రాష్ట్ర ప్రభుత్వమే సిలిండర్‌కు రూ.400లు పన్నురూపంలో తీసుకుంటుందని, పెట్రోల్, డీజిల్ లీటర్‌కు రూ.30లు రాష్ట్ర ప్రభుత్వం పన్ను రూ పంలో వసూలు చేస్తుందని విమర్శించారు. 2014కు ముందు తెలంగాణ రా ష్ట్రంలో 600ఉన్న మద్యం దుకాణాలు ఇపుడు 3వేలకు పైగా చేశారని, బెల్ట్‌షాపులు లక్షలలో ఉనా న్నయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత ్వం ప్రవేశపెట్టిన ఈ-శ్రమ్ కార్డులు, ఆయుష్మాన్ భారత్, పసల్‌బీమా, ఎరువుల సబ్సిడి, ఉజ్వల గా ్యస్, జీవన్‌జ్యోతి గురించి వివ రించారు. ఈ సమావేశంలో శక్తి కేంద్రం ఇంఛార్జ్ తాళ్ల నరేందర్‌రెడ్డి, యూత్ అధ్యక్షులు కాంపెల్లి నారాయణరెడ్డి, కొప్పుల లింగారెడ్డి, కొదమగుండ్ల మట్టయ్య, కోఆర్డ ినేటర్ అంబళ్ల నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు బాల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు ఉరిమళ్ల రామ్మూర్తి, జూలూరి అశోక్, ప ట్టణ ప్రధాన కార్యదర్శి కొణతం నాగిరెడ్డి, బిజెపి నాయకులు తాళ్లూరి నరేష్, మధుసూదన్‌రెడ్డి, బాలిన వెంకట కృష్ణ, వాసు, తాటికొండ పరమేష్‌రెడ్డి, చింతకుంట్ల రాజేష్‌రెడ్డి, ఎడవెల్లి సైదిరెడ్డి, కాల్వ సైదులు, సంపత్, చా రగుండ్ల సైదులు, రాగిరెడ్డి సూర్యతేజారెడ్డి, వెన్నం సురేష్, దేవిరెడ్డి నాగిరెడ్డి, కడియం సతీష్, ధీకొండ వెంకన్న, దొంగరి నవీన్‌రెడ్డి, చిలకరాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవం సందర్భంగా ప్రతిభపరీక్ష

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*

నేరేడుచర్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం సైన్స్ కోఆర్డినేటర్ ఎం.సైదులు ఆధ్వర్యంలో ప్రతిభ పరీక్షను ఆన్‌లైన్‌లో నిర్వహించారు. ఈ పోటీలలో ఇంగ్లీష్ మీడియంలో దిర్శించర్ల జడ్‌పిహెచ్ఎస్ నుండి డి.ప్రణవి ప్రథమ స్థానం, నేరేడుచర్ల విద్యార్థి భరత్ ద్వితీయస్థానం,తెలుగు మీడియంలో నేరేడుచర్ల విద్యా ర్థి సిద్ధు ప్రథమస్థానం, మేడారం విద్యా ర్థిని శాలిని ద్వితీయ స్థానం సాధించి జిల్లా సా ్థయికి ఎంపికయా ్యరు. ఈ కార్య క్రమంలో ఎల్. శ్రీనివాసరావు, బి.మధు, ఉపాధ్యాయులు శ్యామ్,మాధ వి, శౌరి, కృష్ణప్రసాద్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కోసమే కంటి వెలుగు

**- మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ చల్లా శ్రీలతరెడ్డి**

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసమే కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందని నేరేడుచర్ల మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ చల్లా శ్రీలతారెడ్డి అన్నారు. ఆమె మంగళవారం నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని 9వ వార్డులో కంటి వెలుగు శిబిరాని న్న పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక ్కరు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంటి వెలుగు శిబిరంలో సిబ్బంది పకడ్బందీగా ప్రణాళికబద్దంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమున్న వారికి కంటి అద్దాలు, మందులు ఇస్తున్నారని, ఆపరేషన్ అవసరమైన వారికి సరైన తేదీ వివరించి ఇంటికి క్షేమంగా పంపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యా ధికారులు పున్న నాగిని, నవ్య, శృతి, మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు, గ్రంథాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార్కండేయ, కౌన్సిలర్ అమరబో యిన లలితభరత్, నాయకులు ఇంజమూరి మల్లయ్య, అమరబోయిన భరత్‌కుమార్, సులువ యాదగిరి, ఇంజమూరి సైదులు, కాలం నాగయ్య, ఇంజమూరి శ్రీను, టి.శ్రీకాంత్, అమరబోయిన సోమయ ్య, ఇంజమూరి వెంకటేశ్వర్లు, లింగయ్య, ఉష, సునిత,ఆశా వర్కర్లు విజయనిర్మల, యశోద, సునిత, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

*మద్దిరాల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ఏ రజాక్, జడ్పిటీసీ కన్న సూరమ్మ వీరన్నలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని జి కొత్తపెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరు కళ్ల పరీక్షలు చేయించుకొని కావలసిన మందులను అవసరమైన అద్దాలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొబ్బిలి నర్సమ్మ, మండల వైద్యాధికారి ఆశ్రీత, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువత వివేకానందుని ఆదర్శంగా తీసుకోవాలి

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*

యువతీ యువకులు స్వామి వివేకానందును ఆదర్శంగా తీసుకోవాలని హుజూర్‌నగర్ జనసేన పార్టీ నిర్వాహకులు సరికొప్పుల నాగేశ్వరరావు అన్నారు. వివేకానంద స్వామి జయంతి సందర్భంగా గత నెల 11, 12 తేదీలలో జన సేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాస రచన, ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విజేతలకు మంగళవారం నేరేడుచర్లలో బహుమతులందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానందుని స్ఫూర్తితో యువత దేశ భవి ష్యత్‌కు పాటుపడాలని, జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ యువత రాజకీయాలలో చైతన్యవంతం కావాలని కో రారు. ఈ కార్య క్రమంలో జనసైనికులు పవన్, కొమ్మరాజు శ్రీను, చందు, సాయిచరణ్, నర్సింహ, కరుణాకర్ తది తరులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ పట్టాదార్ పాస్ పుస్తకాలు అందిస్తాం

## తహసీల్దార్ సుచరిత

*యాచారం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*

మండలంలోని అర్హులైన అసైన్డ్ పటా ్టదారులందరికీ డిఎస్ పెండింగ్ పూర్తి చేసి నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలు అందించేందుకు సిద్దంగా ఉన్నామని తహసీల్దార్ సుచరిత తెలిపారు. మంగళవారం మండలంలోని మంతన్‌గౌడ్, మంతన్‌గౌరెల్లి, సుల్తాన్‌పూర్ రెవిన్యూ పరిధిలో ఉన్న పలు లావుని పట్టా భూములను పరిశీలించి అర్హులైన లబ్దిదారులను రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణతో కలిసి గుర్తించారు. మంతన్‌గౌడ్‌లో సర్వే నెంబర్ 61లో 79 ఎకరాల 30 గుంటలు, సర్వే నెంబర్ 88లో 93 ఎకరాల 24 గుంటలు, మ ంతన్‌గౌడ్‌లోని సర్వే నెంబర్ 20లో 66 ఎకకాల 16 గుంటలు, సర్వే నెంబర్ 21లో 152 ఎకరాలు, సర్వే 134లో 17 ఎకరాల 13 గుంటలు, సుల్తాన్‌పూర్‌లో సర్వే నెంబర్ 5లో 12 ఎకరాల 6 గుంటలు, సర్వే నె ంబర్ 17లో 56 ఎకరాల 23 గుంటలు, మూడు రెవిన్యూ పరిధిలలో సుమారు 480 ఎకరాల లావుని పట్టా భూమి పాస్ పుస్తకాలు అందజేస్తామని తెలియజేశారు. ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా అర్హులను గుర్తించడంలోఒ రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణతో సర్పంచ్,



ఎంపిటిసి, వార్డు సభ్యులు అందరూ సహకరించి అర్హులైన లబ్దిదారులకు చేకూరేలా చేయాలన్నారు. రైతులు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా రెవిన్యూ వారి సూచనల మేరకు నడుచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయలక్ష్మి కిషన్, నేనావత్ మారు, ఎంపిటిసి జ్యోతి అరవింద్ నాయక్, రైతులు పాల్గొన్నారు.

# మహిళలకు ఆసరాగా కెనరాబ్యాంక్ సేవలు

*గరిడేపల్లి, పిబ్రవరి 14 ప్రభాతవార్త*

## బ్యాంక్ మేనేజర్ రాజశేఖర్‌రెడ్డి

మహిళల సాదికారతకోసం ఆసరాగా నిలిచేందుకు కెనరాబ్యాంక్ విశేషమైన సేవలందిస్తుందని కల్మల్‌చెర్వు బ్రాంచి మేనేజర్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కల్మల్‌చెర్వులో కెనరాబ్యాంక్ ఆధ్వర్యంలో మంగళవారం కుట్టు శిక్షణపై జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతు గ్రామీణ మహిళలకు కెనరాబ్యాంక్ ఎంటర్ ప్రిమాన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా మహిళలకు కుట్టు శిక్షణపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఇలాంటి శిక్షణా కార్యక్రమాల ద్వారా గ్రామీణ మహిళలు స్వయం సమృద్ధి సాధించుకోవచ్చున్నారు. అవగాహన సదస్సుల ద్వారా మహిళలు





మరింత నైపుణ్యం పొందే అవకాశం ఉంటుందన్నారు. దీనిలో భాగంగానే కెనరాబ్యాంక్ ఇటువంటి కార్య క్రమాలను చేపడుతుందని తెలిపారు. బ్యాంకు ద్వారా రైతులకు, వ్యాపార వర్గాలకు, వ్యవసాయ, వ్యవసాయేతర, ఇతర పరిశ్రమలకు వ్యక్తిగత రుణాలను అందించటమే కాక సామాజిక బాధ్యతతో మహిళాభివృద్ధికోసం వారికి అండగా నిలిచి అనేక అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. కెనరాబ్యాంక్ చేపడుతున్న ఈకార్యక్రమాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు గుత్తికొండ ప్రమీల, గ్రామ సర్పంచు మూలగుండ్ల విజయ, సీతారాంరెడ్డి, గరిడేపల్లి, పాలకీడు మండల సమాఖ్య సిసిలు చిన్నా, సుజాత, అసిస్టెంట్ మేనేజర్ వా గ్యానాయక్, ఫీల్డ్ ఆఫిసర్ శ్రీమతి అనగాప్రకాశ్‌తో పాటు కల్మల్‌చెర్వు, పాలకీడు విబికెలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నిరంతరం విద్యుత్ అందించాలి


*మిర్యాలగూడ క్రైం,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*



రైతులకు నాణ్యమైన నిరంతరాయంగా విద్యుత్‌ను అందించాలని మిర్యాలగూడ మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లో ్లర్ లీడర్ బతు ్తల లక్ష్మారెడ్డి (బిఎల్‌అర్) అన్నారు. మంగళవారం విద్యుత్ కోతను నిరసిసూ ్త కాంగ్రెస్ పార్టీ అధ ్వర్యంలో చేపట్టిన ధర్నా సందర్భంగా స్థానిక రాజీవ్ భవన్ నుండి డిఈ కార్యాలయం వరకు భారీగా తరలివెళ్లి రైతులు కార్యాలయం ఎదుట ధర్నా నిర ్వహించి అనంతరం డిఇ వెంకటేశ ్వర్లుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అయన మాటా ్లడుతూ ముఖ్యమంత్రి కెసిఅర్ రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ అందిసు ్తన్నామన్న మాటలు నీటిమూటలుగా మిగిలయా ్యయని, అప్రకటిత విద్యుత్ కోతలతో పొట ్ట దశలో ఉన్న వరి పొలాలు ఎండిపోతున్నాయన్నారు. వారబందీని ఎత్తివేసి కాలువ చివరి భూములకు నిరంతరంగా సాగు నీరందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర ్తలు, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, బిఎల్‌అర్ బ్రదర్ ్స పాల్గొన్నారు. .

# ప్రజా సంక్షేమ పథకాలకు అకర్షితులై..బిఆర్ఎస్‌లో చేరిక

*మిర్యాలగూడ అర్బన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*



అభివృద్ ్ధకి అకరి ్షతులై బిఅర్‌ఎస్‌లో చేరుతున్నటు ్ల మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస ్కర్‌రావు అన్నారు. మంగళవారం వేములపల్లి మండలంలోని కామేపల్లి గ్రామానికి చెందిన 150మంది కార్యకర ్తలు వివిధ పార్టీలను వదిలి బిఅర్‌ఎస్‌లోకి చేరారు. అనంతరం వారికి పార్టీ కండువాలు కప్పి అహ ్వానించారు. ఈ సందర ్భంగా ఎమ్మెల్యే మాటా ్లడుతూ సిఎం కెసిఅర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ ్ధ ఇతర రాష్ట్రాలకు అదర్శంగా నిలుస్తు ందన్నారు. ప్రతి కార్యకర ్త కుటుంబానికి గులాబి పార్టీ అండగా ఉంటుందని, రూ.100 చెల్లించి సభ్యత ్వం పొందిన కార్యకర ్తకు రూ.2లక్షల భీమా సదుపాయం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్‌రెడి ్డ, వైస్‌ఎంపిపి అమరావతి సైదులు, ఇరుగు వెంకటయ్య, కృపాకర్‌రావు, సర్పంచ్ చిర్ర మల్లయ్యయాదవ్, వెంకటేశ ్వర్లు, దినేష్, రామచంద్రు, వెంకన్న, దేవరాజ్ పాల్గొన్నారు.

# మండలానికి అధిక నిధులు కేటాయించాలి: జడ్పీటీసి

*యాచారం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*



యాచారం మండల అభివృద్దిలో భాగంగా మండలానికి అధిక నిధులు కేటాయించాలని జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య మంగళవారం జడ్పీ చైర్‌పర్స న్‌ను మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించారు. ఈ సందర్భ ంగా ఆమె మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను గురించి వివరించారు.

# కంటి వెలుగుతో పేదల కళ్లల్లో కాంతులు - ఎంపిపి పెండెం సుజాత

*గరిడేపల్లి, పిబ్రవరి 14, ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమం పేదల కళ్లల్లో కాంతులు నింపుతుందని గరిడేపల్లి ఎంపిపి పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండలంలోని సర్వారం గ్రామంలో మంగళవారం కంటివెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ మదిలో మెదిలన ఆలోచనతో చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల మనస్సులో నిలిచిపోతుందన్నారు. గ్రా మాల్లోని వృద్దులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యి కంటి పరీక్షలు చేయించుకుంటున్నారని తెలిపారు. గతంలో పట్టణాలకు వెళ్లి కంటి పరీక్షలు చేయించుకు నేవారని, ోనేడు తమ గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమం ద్వారా పరీక్షలు చేయించుకుని అవసరమైన చికిత్స ను పొందే అవకాశం ఏర్పడిందన్నా రు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి పోరెడ్డి శైలజారవీందర్‌రెడ్డి, ఎంపిడివో వనజ గ్రామస్తులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనాన్ని తనికి చేసిన ఎంపిపి

*గరిడేపల్లి, పిబ్రవరి 14 ప్రభాతవార్త*



మండలంలోనికల్మల్‌చెర్వు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ఎంపిపి పెండెం సుజాత శ్రీనివాస్‌గౌడ్ ఆకస్మికంగా తనికి చేశారు. పాఠశాలలో విద్యా ర్థులకు అందిస్తున్న ఆహారాన్ని జడ్‌పిటిసి పోరెడ్డి శైలజారవీందర్‌రెడ్డి, వైస్ ఎంపిపి గుత్తికొండ ప్రమీలవెంకటరమణారెడ్డితో కలిసి పరిశీలించారు. భోజనం అందిస్తు న్న తీరుపై విద్యార్ధులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు నియోజకవర్గంలో ప్రతిరోజు జరుగుతున్న కార్యక్రమాల పట్ల, అభివృద్ధి పనుల పట్ల ప్రత్యేకమైన శ్రద్ద కనపరుస్తు శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి కంటికి రెప్పలా కాపాడుతున్నారని తెలిపారు. ఆయన నాయకత్వంలో చేప డుతున్న అభివృద్ధి పనులలో భాగస్వామ్యులు కావటం తమ అదృష్టమన్నారు. ఎమ్మెల్యే సైదిరెడ్డిని ఆదర్శంగా తీసుకుని అభివృద్ధి పనులపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు

# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం: ఎంసీ కోటిరెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14:**

గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. మంగళవారం వారం అనుముల మండలం మదారిగూడెం గ్రామంలో నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ నిధులు 17.50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుబంధు, రైతు భీమా, 24 గంటల కరెంటు, నిరుపేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్, దళిత బంధు వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి యావత్తు దేశం తెలంగాణ వైపు చూసేలా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఎంపీపీలు సుమతిపురుషోత్తం, భగవాన్‌నాయక్, మన్నెం రంజిత్‌యాదవ్, కుందారపు సైదులు, రావుల చినబిక్షం, రావుల రాంబాబు, నడ్డి లింగయ్య, పోషం శ్రీనివాస్‌గౌడ్, మున్న, రిక్కల వెంకట్‌రెడ్డి, బెడుదూరి వెంకట్‌రెడ్డి, రిక్కల కొండారెడ్డి, రిక్కల పెదవెంకట్‌రెడ్డి, మనాది పురుషోత్తం,యాదవ్, లక్ష్మణ్‌నాయక్, మాతాంగి కాశయ్య, షేక్ మక్బూల్, అస్గర్, జహీర్, షేక్ జలీల్, గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన రాజునాయక్

**యాచారం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**



మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన మూలి జంగమ్మ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సాయంత్రం మృతి చెందింది. విషయాన్ని తెలుసుకున్న మాజీ సర్పంచ్ రాజునాయక్ ఆమె భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఎల్లవేళలా తన సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.

# దివ్యాంగులకు ట్రై సైకిళ్లను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14:**

అనుముల మండల ప్రజా పరిషత్ కార్యాలయంల జిల్లా స్త్రీ సంక్షేమ అధికారిని , మండల ఎంపీపీ సుమతిపురుషోత్తం అధ్వర్యంలో దివ్యాంగులకు ట్రై సైకిల్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి పాల్గొని పంపిణీ చేశారు. ఈసందర్భంగా మండలంలోని అన్నారం 2, మదారిగూడెం1, హజారిగూడెం 1 వాసులకు ట్రై సైకిల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఎంపీపీలు భగవాన్‌నాయక్, మన్నెం రంజిత్‌యాదవ్, కుందారపు సైదులు, రావుల చినబిక్షం, రావుల రాంబాబు, నడ్డి లింగయ్య, అబ్దుల్ హలీం, మున్న, మనాది పురుషోత్తంయాదవ్, మాతాంగి కాశయ్య, మక్బూల్, అస్గర్, జహీర్, సీడీపీవో గంధం పద్మావతి,ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు. ఎన్‌సీడీ కిట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ: అనుముల మండల ప్రజా హెల్త్ సెంటర్ ప్రభుత్వ డాక్టర్, మండల ఎంపీపీ సుమతిపురుషోత్తం అధ్యక్షతన నిర్వహించిన ఎన్‌సీడీ కిట్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి మంగళవారం పాల్గొని ఆశా వర్కర్లకు కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఎంపీపీలు భగవాన్‌నాయక్, మన్నెం రంజిత్‌యాదవ్, కుందారపు సైదులు, రావుల చినబిక్షం, రావుల రాంబాబు, నడ్డి లింగయ్య, అబ్దుల్ హలీం, మున్న, మనాది పురుషోత్తంయాదవ్, మాతాంగి కాశయ్య, మక్బూల్, అస్గర్, జహీర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# హైవే రోడ్డు వెంబడి వాహనాలు నిలపరాదు :ఎస్ఐ రంజిత్ రెడ్డి

**పెద్దఅడిశర్లపల్లి,ఫిబ్రవరి14,ప్రభాతవార్త:**




మండలంలోని కోదాడ-జడ్చర్ల ప్రధాన హైవే రహదారిపైన ఉన్న దుకాణాల ముందు ఉన్న పాదచారులు నడిచే రోడ్డుపై వాహనలు నిలువరాదు అని గుడిపల్లి ఎస్ఐ ఎ.రంజిత్‌రెడ్డి అన్నారు.మంగళవారం నాడు గుడిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గుడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో హైవే పైన ఉన్న చిల్కమర్రి,అంగడిపేట ఎక్స్-రోడ్డు,ఘనపురం,రంగారెడ్డిగూడెం స్టేజీ వ్యాపారస్తులు దుకాణాల ముందు పాదచారుల కోసం ఏర్పాటు చేసిన రహదారులపైన వాహనాలు నిలువకుండ చూసుకోవాలని అన్నారు,మండలంలోని అంగడిపేట ఎక్స్-రోడ్డు పైన ఉన్న వ్యాపారస్తులతో మాట్లాడడంతో పాటు వారికి హెచ్చరికలను జారీ చేయడం జరిగింది,హైవే రోడ్డులపై ప్రమాదాలు కాకుండా వ్యాపారస్తులు,ప్రజలు పోలీస్‌శాఖకు సహకరించాలని కోరారు.నిబంధనలకు విరుద్ధంగా ప్రజలకు ఇబ్బంది కలిగించిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

# వీరబ్రహ్మేంద్రస్వామిని దర్శించుకున్న జైవీర్‌రెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14:**

అనుముల మండలం పులిమామిడి గ్రామంలో నిర్వహించిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి మంగళవారం పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆలయంలో స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమలను నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు జైవీర్‌రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్, మండల అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, వైస్ ఎంపీపీ మాలే అరుణసత్యనారాయణరెడ్డి, గౌని రాజారమేష్‌యాదవ్, కుందూరు రాజేందర్‌రెడ్డి, పగడాల నాగరాజు, బ్రహ్మాచారి, మాలే జాన్‌రెడ్డి, జాని, వడ్డేగోని కృష్ణ, పరమేష్, కొండయ్య, డాక్టర్ వెంకన్న, బొమ్మపాల మహేష్, కంపసాటి శ్రీను, గోగు వెంకట్‌రెడ్డి, మాలే అరవిందరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కోటేష్, బొమ్మపాల రాములు, గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయాల కోసం కాదు ప్రజల కోసమే పాదయాత్ర

**సూర్యాపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**



తాను రాజకీయాల కోసం పాదయాత్ర చేయడం లేదని ప్రజల బాధలు, కష్టాలు సమస్యలు తెలుసుకోవడం కోసం మాత్రమే పాదయాత్ర చేపట్టాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి చేపట్టిన పాదయాత్ర మంగళవారం సూర్యాపేట మండలం లోని బాలెంల గ్రామం నుండి ఆరెగూడెం, పుల్లంవారిగూడెం గ్రామాల మీదుగా దాస్ తండా వరకు పాదయాత్ర చేరుకుంది. ఈ సందర్భంగా పటేల్ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లో తనకు ఎవరకు గాడ్ ఫాదర్ లేదని ప్రజలే నాకు గాడ్ ఫాదర్ అని స్పష్టం చేశారు. పెద్దకుటుంబంలో అతి సున్నితంగా పెరిగిన తాను ప్రజల సమస్యలు తెలుసుకోవాలని ఉద్దేశంతోనే పాదయాత్రను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. రుణమాఫీ చేయకుండా రైతులను ఆర్థికంగా ఇబ్బంది పెట్టడంతో పాటు విద్యుత్ వ్యవసాయానికి గురి అవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, సూర్యాపేట సీఎస్ఎస్ డైరెక్టర్ గట్టు శ్రీనివాస్, మాజీ డీసీసీబీ డైరెక్టర్ ముదిరెడ్డి రమణారెడ్డి, బాలెంల సర్పంచి రామసాని రమేష్‌నాయుడు, మాజీ సర్పంచ్ మారేపల్లి ప్రభాకర్ పాల్గొన్నారు.

# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14:**



అనుముల మండల ఎంపీపీ అవుల సుమతిపురుషోత్తం పెద్దకుమారుడు అవుల అభిరామ్ జన్మదిన వేడుకల్లో మంగళవారం ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా చిన్నారులను ఆయన ఆశీర్వదించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఎంపీపీలు భగవాన్‌నాయక్, మన్నెం రంజిత్‌యాదవ్, కుందారపు సైదులు, రావుల చినబిక్షం, రావుల రాంబాబు, నడ్డి లింగయ్య, అబ్దుల్ హలీం, రాములునాయక్, చింతకాలయ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ రమేష్, మున్న, మనాది పురుషోత్తంయాదవ్, మాతాంగి కాశయ్య, మక్బూల్, అస్గర్, జహీర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీసీ డ్రైన్, రోడ్డు పనులను ప్రారంభించాలని మున్సిపాల్ కమీషనర్‌కు వినతి



**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14:**

హాలియా మున్సిపాలిటీలో సీసీ డ్రైన్, సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించాలని మున్సిపాలిటీ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ వెంకట్‌రెడ్డి మున్సిపాలిటీ కమీషనర్‌కు వినతి పత్రం అందజేశారు. మున్సిపాలిటీకి స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నుంచి 15 కోట్ల రూపాయలు మంజూరు చేశారని అందులో సీసీ డ్రైన్లకు, సీసీ రోడ్లకు 4.5 కోట్ల రూపాయలను మాత్రమే కేటాయించారని , ఇట్టి పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియ పూర్తియి అయి 6 నెలలు అయినా సదరు కాంట్రాక్టర్ ఇంత వరకు పనులను ప్రారంభించలేదన్నారు.పనులను ప్రారంభించాలని లేనియెడల కాంట్రాక్టర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

# డబుల్ ఇంజన్ సర్కార్ వస్తేనే తెలంగాణ అభివృద్ధి

**-మిర్యాలగూడ అసెంబ్లీ పాలక్ కవిత**

*మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*

డబుల్ ఇంజన్ సర్కార్ వస్తేనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మిర్యాలగూడ అసెంబ్లీ పాలక్ కవిత అన్నారు. ప్రజాగోస-బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ మండలంలోని రుద్రారం, హట్యాతండా గ్రామాలను లచి చ్చరెడ్డితో కలిసి పర్యటించారు. అనంతరం అమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించలేదని, ఇప్పటి వరకు ఎలాంటి రైతు రుణమాఫీ చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చేతకాదని, గిరిజనులకు ఇప్పటి వరకు ప్రభుత్వం ఏమి చేయలేదన్నారు. బిజెపి పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లాగా పనిచేయాలన్నారు. రైతుల పంటల సాగులో రాయితీ ఎత్తేసి వారి అత్మహత్యలకు ప్రభుత్వం కారణమవుతుందన్నారు. బిజెపి క్షేత్రస్థాయితో బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు, మండల అధ్యక్షులు పులి విద్యాసాగర్, కొండేటి సరిత, జంగిలి రవికుమార్‌యాదవ్, చౌగాని వెంకన్న, యాదమ్మ, భాష, జితేందర్, రామన్ తదితరులు పాల్గొన్నారు.




## వంతెన పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

*త్రిపురారం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*

త్రిపురారం-కుక్కడం ప్రధాన రహదారిపై బాబుసాయిపేట వద్ద రోడ్డు భవనాలశాఖ అధ్వర్యంలో నిర్మిస్తున్న రహదారి వంతెన పనులను



త్వరితగతిన పూర్తి చేయాలని నిడమనూర్ ఎఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం వంతెన రహదారి పనులను డిఇ గణేష్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రూ.3.75కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న రోడ్డు వంతెన మండలంలోని పలు గ్రామాల ప్రజలతో పాటు వివిధ మండలాలను అనుసందానం చేస్తున్న ఈ రహదారి ఎంతో ఉపయోగపడుతుందని, రహదారి పనులను నాణ్యాత ప్రమాణాలతో పూర్తి చేసి వినియోగంలోకి తీసుకరావాలన్నారు.

## అమరవీర జవాన్లకు ఘన నివాళ్లు

*మిర్యాలగూడ అర్బన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణంలోని బాపూజీనగర్ సర్కిల్ వద్ద విద్యార్థులు మానవహారం నిర్వహించి పుల్వామ దాడిలో ప్రాణాలు కోల్పోయిన దేశ అమరవీర జవాన్లకు మంగళవారం ఘనంగా నివాళులర్పించి అనంతరం జాతీయ గీతం అలపించారు. ఈ సందర్భంగా బిఅర్ఎస్ అధికారప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ ఉగ్రమూకదాడిలో అసువులుబాసిన సిఅర్ఎఫ్ వీరజవాన్ల సేవలను స్మరించుకుంటూ జాతీయ జెండాలు చేతబూని పాఠశాల విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. దేశం కోసం ప్రాణాలు కోల్పోయిన వారిని ప్రతి ఒక్కరూ అదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నీరజ, అయిల వెంకన్న, వద్ది మల్లేష్, సంకబుద్ది సత్యంయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అర్థిక సహాయం

*త్రిపురారం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*



మండలంలోని మర్రిగూడెం గ్రామానికి చెందిన సంగం రాములుకు రూ.60వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును మంగళవారం సర్పంచ్ బాలి పద్మ బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదలకు వరంలాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ పార్టీ మండల నాయకులు బాలి శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు బిట్టు శేఖర్, గందె అశోక్, కుంచం శంకర్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## 21న సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి

*చందంపేట,14ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

బంజారా ఆరాధ్యదైవమైన శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా చందంపేట మండలంలో పొల్లేపల్లి స్టేజి వద్ద ఈ నెల 21వ తేదీ ఉదయం 10గంటలకు అన్ని పార్టీలకు అతీతంగా జయంతి బోగ్ బండార్ కార్యక్రమ వేడుకలు నిర్వహిస్తున్నట్లు సేవాలాల్ మహరాజ్ చందంపేట ఉత్సవ కమిటి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని బంజారా నాయకులు ఎంపిపి, జెడ్పిటిసి అన్ని పార్టీల అధ్యక్షులు ,సర్పంచులు, ఎంపిటిసిలు,ఉద్యోగులు , బంజారా సోదరసోదరీమణులు, నాయకులు పార్టీలకతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం ఉన్నట్లు వారు ప్రకటనలో పేర్కొన్నారు.

## జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

*చింతపల్లి,14ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



మహాశివరాత్రి సందర్భంగా మల్లికార్జునస్వామి దేవాలయ జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంటు పోటీలు చింతపల్లి మండల పరిధిలోని నెల్వలపల్లి గ్రామంలోని బిసిసి మైదానంలో మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తీదేడ్ ఎంపిటిసి బూరుగు ధనమ్మ మల్లయ్య,నెల్వలపల్లి సర్పంచ్ గున్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాజి సర్పంచ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణ్ హాజరయ్యి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోలగోని శారద వినోద్‌గౌడ్,వార్డు నెంబర్ నక్క లక్ష్మయ్య, కడారి వెంకటేష్, ఆర్గనైజర్‌లు అంగిరేకుల మధు,గుణమోని రాజశేఖర్, బండ్ల నాగయ్య, గజ్జల మల్లారెడ్డి,కడారి ధశరథ, కడారి అశోక్, నరుముల శంకర్ ,గొడ్డటి దేవేందర్, నరిమళ్ల నరేష్,గొడ్డటి శ్రీకాంత్, సెక్రటరీ బూసిపాక రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మందుల కిట్ల పంపిణీ

*త్రిపురారం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*



తెలంగాణ ప్రభుత్వం పేదలకు ప్రభుత్వ వైద్యం సకాలంలో అందించడంతో పాటు అవసరమైన వైద్య పరీక్షలు, మందుల పంపిణీ ఉచితంగా అందజేస్తున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ రమావత్ శంకర్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక అరోగ్యకేంద్రంలో ఎంపిపి అనుముల పాండమ్మ, జడ్పిటిసి ధనావత్ భారతి, ఎఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి , సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డితో కలిసి మదుమేహం, రక్తపోటు మందుల కిట్లను అందజేశారు. అదే విధంగా అంజనపల్లి తదితర గ్రామాల్లో వైద్య అరోగ్య సిబ్బంది అయా మందుల కిట్లను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యులు బాలునాయక్, సర్పంచ్ అవిరెండ్ల వీరయ్య, నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి , భాస్కర్‌నాయక్, బాలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అమర జవాన్ల త్యాగాలు మరవలేనివి



*త్రిపురారం, ఫిబ్రవరి 14 ప్రభాతవార*

దేశ రక్షణలో ప్రాణాలర్పించిన అమర జవాన్ల త్యాగాలు మరవలేనివని ఎఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం పుల్వామాలో ఉగ్రమూకదాడిలో అసువులుబాసిన సిఅర్ఎఫ్ వీరజవాన్ల సేవలను స్మరించుకుంటూ జాతీయ జెండాలు చేతబూని పాఠశాల విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి మానవహారం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 2019 ఫిబ్రవరి 14న జమ్ముకాశ్మీర్-శ్రీనగర్ జాతీయరహదారిపై జైషే మహ్మద్ ఉగ్రవాదులు సిఅర్‌పిఎఫ్ కాన్వాయ్‌పై మానవబాంబు రూపంలో దాడి చేసి 43మంది సైనికుల మృతికి కారణమయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అనుముల పాండమ్మ, సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ పిబి శ్రీనివాస్, మాజీ సైనికుడు అవిరెండ్ల సైదులు, ప్రధానోపాధ్యాయులు కర్నాటి వెంకటేశం, ప్రిన్సిపాల్ బూర్గు నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## మినీ గురుకులంలో ప్లేట్లు, గ్లాసుల పంపిణీ

*త్రిపురారం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని ఎస్‌టి మినీ గురుకుల పాఠశాలలో ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా అందజేస్తున్న ప్లేట్లు, గ్లాసులను మంగళవారం పాఠశాల ప్రిన్సిపాల్ శీలాతో కలిసి ఎంపిపి పాండమ్మ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం అందజేస్తున్న ఉచిత వసతి, విద్య, మధ్యాహ్నాభోజన పథకం, దుస్తులు, పాఠ్యపుస్తకాలను వినియోగించుకొని మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో అనుముల శ్రీనివాస్‌రెడ్డి ,

## సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా సెలవు ప్రకటించాలి

*కొండమల్లేపల్లి,14ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

సద్గురు సేవాలాల్ మహారాజ్ 284 జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు,కళాశాలలకు సెలవు ఇవ్వాలని బంజారా సంఘం నాయకులు విద్యాసంస్థల యాజమాన్యాలను కోరారు. ఈ మేరకు మంగళవారం వారు ఆయా కళాశాలలు, పాఠశాలల యాజమాన్యానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక కొండమల్లేపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో రామవత్ సేవనాయక్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రభుత్వ , ప్రైవేట్ విద్యాసంస్థలు సేవాలాల్ మహారాజ్ 284 జయంతి సందర్భంగా నేడు (బుధవారం) సెలవు ఇవ్వాలని కోరారు. ఇందుకు మండల కేంద్రంలోని విద్యాసంస్థలు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# సంపూర్ణ ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం

## ....జెడ్‌పిటిసి కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి

*చింతపల్లి,14ఫిబ్రవరి,(ప్రభాతవార్త):*



సంపూర్ణ ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం అని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటి చైర్మన్,చింతపల్లి మండల జెడ్‌పిటిసి చింతపల్లి మండల జెడ్‌పిటిసి కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి అన్నారు.మండల కేంద్రంలోని ఉప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్యాధికారిని శ్రీదేవి ఆధ్వర్యంలో షుగర్ బిపి వ్యాధిగ్రస్తులకు ఎన్‌సిడి కిట్ల పంపిణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై వ్యాధిగ్రస్తులు కిట్స్ నుఅందజేసి మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో ఖరీదైన వైద్యం పేదలకు అందని ద్రాక్షలా ఉండేదని , తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజల ఆరోగ్య రక్షణ లక్ష్యంగా వైద్య రంగాల్లో అనేక పథకాలను ప్రవేశపెడుతున్నారన్నారు. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి సహాయ నిధి పథకంతో వేలాది రూపాయలు మంజూరు చేసి కార్పోరేట్ వైద్యం అందిస్తూ పేదల ప్రాణాలకు భరోసా ఇస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో గ్రామాల్లో వైద్యశాల లేక సమయానికి వైద్యం అందక అనేక మంది ప్రాణాలు కోల్పోయారని నేడు తెలంగాణ ప్రభుత్వం పల్లెల్లో పట్టణాల్లో బస్తి దావకానాలను ఏర్పాటు చేసి వైద్యులను అందుబాటులో ఉంచి సత్వరం వైద్యం అందిస్తుందన్నారు. పుట్టిన పసి బిడ్డను మొదలుకొని వయో వృద్ధుల వరకు అన్ని రకాల వైద్య సేవలను ప్రభుత్వ వైద్యశాలలో అందిస్తున్నట్లు తెలిపారు. బిపి షుగర్ వంటి వ్యాధులకు ఎన్‌సిడి కిట్ల ద్వారా ఖరీదైన మందులను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ కాన్పులు పెరిగాయని, మాతా శిశు సంరక్షణ కోసం వైద్య ఆరోగ్య శాఖ అంగన్వాడీ విద్యాశాఖల ద్వారా అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం అందించే సదుపాయాలను ప్రజలు సద్వినియోదగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి సర్పంచ్ ముచర్ల యాదగిరి, ఎంపిటిసి సదానందం, ఖలీదు, వైద్య సిబ్బంది, ఆశావర్కర్స్, పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో మౌళిక సదుపాయాలను కల్పించాలని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా

*చౌటుప్పల్, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త*



చౌటుప్పల్‌లోని ప్రభుత్వ ఆస్పత్రిలో కనీస మౌళిక వసతులు లేక ఆస్పత్రికి వచ్చిన రోగులు ఇబ్బందులకు గురౌతున్నారని, ఆస్పత్రిలో కనీస మౌళిక సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేస్తూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం ఆస ్పత్రి ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో రోగుల నుంచి వివరాలను సేకరించారు. ఆస్పత్రిలో 16 మంది వైద్యులు ఉండాల్సి ఉండగా కేవలం ముగ్గురితో వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. తక్షణం 100 పడకల ఆస్పత్రిగా మార్చి వైద్యులను పూర్తి స్థాయిలో నియమించాలన్నారు. ఈ కార్యక్రంలో డివైఎఫ్ఐ మున్సిపల్ అధ్యక్షులు దేవ రాజు, సామిడి నాగరాజురెడ్డి, సుర్కంటి శంకర్‌రెడ్డి, బోదాసు వెంకటేశం, ఎస్‌కె.మదార్, చింతకింది సుందర్ తదితరులున్నారు.

## కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

*చౌటుప్పల్, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డా॥గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్‌లోని 3వ శక్తి కేంద్రంలో ప్రజాగోస, బిజెపి భరోసా, స్ట్రీట్ కార్నర్ సమావేశం మంగళవారం రాంనగర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత రెండున్నరేళ్లుగా ఉచిత రేషన్ బియ్యం అందిస్తు ందన్నారు. కరోనా సమయంలో ఉచిత వ్యాక్సిన్ దేశ ప్రజలకు అందించి ప్రజల రపాణాలను కాపాడారన్నారు. తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే దేశంలో, రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే సాధ్యమౌతుందని, ఈ విషయాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు రామనగోని శంకర్, యు.వెంకటేశం, కాసుల వెంకటేశం, దాసోజు భిక్షమాచారి, ఎల్లంకి పాండు, బుడ్డ సురేష్, వడిచర్ల రాజయ్య, ఉబ్బు బుచ్చయ్య, ఎలుకరాజు కోటయ్య, కైరంకొండ అశోక్, మొగుదాల రమేష్, పాక పద్మ చిరంజీవి, ఊడుగు యాదయ్య, కంచర్ల గోవర్దన్‌రెడ్డి, కట్ట కృష్ణ, గుజ్జుల శ్రీనివాస్‌రెడ్డి, కడారి ఐలయ్య, మారగోని గణేష్, ఊదరి రంగయ్య, కడారి ఐలయ్య, పర్నె శేఖర్‌రెడ్డి, శ్రీహరి, కొండూరు దుర్గయ్య తదితరులున్నారు.

## బిజెపి కార్యవర్గ సభ్యునిగా పల్లపు బుద్దుడు

*చిట్యాల, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త*



భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పల్లపు బు ద్దుడును నియమిం చినట్లు పార్టీ జిల్లా కార్యదర్శి నిమ్మల రాజశేఖర్‌రెడ్డి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భ ంగా బుద్దుడు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్, మాజీ ఎమె ల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి, నాయకులు శేపూరి రవీందర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, తనపై ఉంచిన బాధ్యత నెరవేరుస్తానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు.

## ధరఖాస్తుల గడువు పొడిగింపు


*నిడమనూరు, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతిలో ప్రవేశానికి, 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు గల ఖాళీ సీట్ల ప్రవేశానికి ధరఖాస్తు గడువును ఫిబ్రవరి 22 వరకు పొడిగించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రంజిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో ప్రవేశానికి ఏప్రిల్ 16న ఉదయం 10 గంటలకు, 7వ తరగతి నుండి 10వ తరగతి గల ఖాళీ సీట్లకు ఏప్రిల్ 16న మధ్యాహ్నం 2 గంటలకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు ఈ నెల 22లోపు సదరు వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలన్నారు

## ఎన్‌సిడి మందుల కిట్ల పంపిణీ

*చౌటుప్పల్, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 11వ వార్డులోని ఆరోగ్య ఉప కేంద్రంలో మంగళవారం ఆరోగ్య మేళా ప్రోగ్రాం ను నిర్వహించారు. ఈ సందర్భంగా బిపి, షుగర్ వ్యాధులతో బాధపడుతున్న వారికి సమకూర్చిన ఎన్‌సిడి మాత్రల కిట్లను మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా॥యశోద, డా॥కాటం రాజు, వేణుగోపాల్, ఆశా వర్కర్లు తదితరులున్నారు.

## నేడు డబుల్ బెడ్ రూం లబ్ధిదారుల ఎంపిక

*బీబీనగర్, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త*

బీబీనగర్ పట్టణంతో పాటు కొండమడుగు గ్రామాల్లో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపు లాటరీ పద్దతి ద్వారా బుధవారం ఎంపిక చేయనున్నట్లు తహశీల్దార్ అశోక్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బీబీనగర్‌లో 11,ఇండ్లకు గాను 359 మంది ధరఖాస్తులు చేసుకోగా 202 మందిని వివిధ కారణాలతో తిరస్కరించగా 157 మంది అర్హులుగా ఉన్నారన్నారు. ఇందులో రిజర్వేషన్ పద్దతిలో ఎస్సీలకు -4, ఎస్టీలకు-2, మైనార్టీలకు-1, బిసి, ఇతరులకు-4 లబ్ది దారుల ఎంపిక ప్రజా ప్రతినిధుల ఎదుట పారదర్శకంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని తహశీల్దార్ అశోక్‌రెడ్డి కోరారు.

## బిజెపి శక్తి కేంద్రాల సమావేశంను జయప్రదం చేయండి

*బీబీనగర్, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త*

బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు సుర్కంటి జంగారెడ్డి ఆధ్వర్యంలో బిజెపి ముఖ్య కార్యకర్తలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిజెపి అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ విచ్చేసి మాట్లాడుతూ ఈ నెల 15న గూడూరులో బిజెపి బరోసా శక్తి కేంద్ర కార్నర్ సమావేశం నిర్వహించడం జరుగుతుందని, సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పోటోళ్ల శ్యామ్‌గౌడ్, గూడూరు నరోత్తంరెడి , దాసబోని వెంకటేశం, పొట్ట నవీన్, గడ్డం జంగారెడ్డి, బోయపల్లి గోపాల్‌రెడ్డి, ధర్మ బస్వారెడ్డి, రత్న కృష్ణ, దరావత్ రాజు నాయక్, జగన్మోహన్‌రెడ్డి, బరిగె రవి, సోమారం శంకర్, జ్ఞాన మల్లేశం, సుదర్శన్, విశ్వనాధం, సాయిలు, ఉప్పలాచారి, శేఖర్, గణేష్, శ్రీకాంత్, శ్రీనివాస్‌రెడ్డి, మురళి, సతీష్ నాయక్, శంకర్‌రెడ్డి తదితరులున్నారు.

## ఆర్టీసి బస్సు చార్జీలలో 10 శాతం రాయితీ

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త*



నార్కట్‌పల్లి పట్టణ, పరిసర గ్రామ ప్రజలు పెళ్ళిళ్లకు, శుభకార్యాలకు, వనభోజనాలకు, యాత్రలకు వెళ్ళాలంటే ముదస్తుగా ఆర్టీసి బస్సులను జూన్ 30వ తేదీలోగా బుక్ చేసుకుంటే బస్సు చార్జీలపై 10 శాతం రాయితీ పొందే అవకాశం ఆర్టీసి సంస్థ కల్పించడం జరిగిందని నార్కట్‌పల్లి డిపో మేనేజర్ వెంకటమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాఘ మాసం, శైవ క్షేత్రాలు, కార్తీక మాసం, అయ్యప్ప భక్తులు శబరిమల దర్శనం కొరకు ఆర్టీసి బస్సులపై గతంలో 10శాతం తగ్గింపు ఇచ్చేవారని, గత డిసెంబర్ 31తో గడువు ముగిసిందని తెలిపారు.ఆర్టీసి సంస్థ మరోసారి ఈ నెల 8వ తేది నుండి జూన్ 30వ తేది వరకు అన్ని రకాల బస్సులపై వారు తీసుకునే ప్రత్యేకబస్సులపై10శాతరాయితీ ఇవ్వడం జరుగుతందన్నారు. శుభార్యాలకైనా నార్కట్పల్లి డిపోలో స్పెషల్ టైప్ బస్సు కావాలని వచ్చే వారికి,ప్రైవేటు బస్సుల కన్నా తక్కువ చార్జ్‌తో పాటు 10 శాతం చార్జీలు తగ్గించి (రాయితీ) ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.ఈ రాయితీని జూన్ 30వ తేదీ వరకు గడువు ఉన్నప్పటికే కొందరికి ఆగస్టు నెల 28వ తేదీలోగా శుభకార్యాలు ఉన్నవారు సైతం జూన్ 30వ తేదీలోగా ముందస్తుగా బస్సులను బుక్ చేసుకున్న వారికి అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.ఆర్టీసి కల్పిస్తున్న 10 శాతం రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ వెంకటమ్మ కోరారు.

# బిజెపి శక్తి కేంద్రాల సమావేశంను జయప్రదం చేయండి

బీబీనగర్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు సుర్కంటి జంగారెడ్డి ఆధ్వర్యంలో బిజెపి ముఖ్య కార్యకర్తలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిజెపి అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ విచ్చేసి మాట్లాడుతూ ఈ నెల 15న గూడూరులో బిజెపి బరోసా శక్తి కేంద్ర కార్నర్ సమావేశం నిర్వహించడం జరుగుతుందని, సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పోటోళ్ల శ్యామ్‌గౌడ్, గూడూరు నరోత్తంరెడి , దాసబోని వెంకటేశం, పొట్ట నవీన్, గడ్డం జంగారెడ్డి, బోయపల్లి గోపాల్‌రెడ్డి, ధర్మ బస్వారెడ్డి, రత్న కృష్ణ, దరావత్ రాజు నాయక్, జగన్మోహన్‌రెడ్డి, బరిగె రవి, సోమారం శంకర్, జ్ఞాన మల్లేశం, సుదర్శన్, విశ్వనాథం, సాయిలు, ఉప్పలాచారి, శేఖర్, గణేష్, శ్రీకాంత్, శ్రీనివాస్‌రెడ్డి, మురళి, సతీష్ నాయక్, శంకర్‌రెడ్డి తదితరులున్నారు.



## భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలి

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

మహాశివరాత్రి సందర్భంగా పానగల్ ఛాయా సోమేశ్వర ఆలయంలో జరిగే ఉత్సవంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆలయంలో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలయానికి రోజు రోజుకు భక్తుల తాకిడి పెరుగుతున్నందున అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని వివిధ శాఖలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులను ఆదేశించారు. బార్‌కేడింగ్, శానిటేషన్, మంచి నీటి వసతులతో పాటు అన్ని ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. రూ. 123 కోట్లతో త్వరలో ఆలయంలో నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జయచంద్రారెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కమీషనర్ కెవి రమణాచారి, ఆలయ చైర్మన్ అనంతరెడ్డి, అబ్బగోని రమేష్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగపరుచుకోవాలి

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో ఉన్న ప్రతీ ఒక్కరికీ మెరుగైన కంటి చూపు కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అమలు చేయబడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని నార్కట్‌పల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని అమ్మనబోలు గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు వైద్య సిబ్బందికి సహరించాలని కోరారు.కార్యక్రంలో స్థానిక సర్పంచ్ బద్దం వరలక్ష్మి రాంరెడ్డి, ఉప సర్పంచ్ జాన్ రెడ్డి, ఎంపిటిసి సైదులు, గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము గిరి, కమిటి డైరెక్టర్ కట్టంగూరు సత్తయ్య, కార్యక్రమానికి సంబంధించిన వైద్యులు, సిబ్బంది, గ్రామ పంచాయితీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల చేతుల్లో బిజెపికి రాజకీయ పతనం తప్పదు

కోదాడ రూరల్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణను నిర్లక్ష్యం చేస్తున్న బిజెపి మాదిగల శత్రువు అని మాదిగల చేతుల్లో బిజెపికి రాజకీయ పతనం తప్పదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హెచ్చరించారు. స్థానిక ఎంఎస్ కళాశాల ఆడిటోరియంలో జరిగిన ఎంఎస్‌పి, ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్, అనుబంధ సంఘాల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో సంపూర్ణ మెజార్టీతో అధికారం కలిగి ఉండి ఎన్నో బిల్లులు, రాజ్యాంగ సవరణలను పార్లమెంట్‌లో ఆమోదించుకున్న బిజెపి ఒక్క ఎస్సీ వర్గీకరణ బిల్లు విషయంలో మాత్రం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. 29 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ చేస్తున్న పోరాటానికి మద్దతు తెలిపి కేంద్రంలో అధికారంలోకి వస్తే 100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి, ఇచ్చిన మాటను నిలబెట్టుకోకుండా బిజెపి వ్యవహరించడం నమ్మకద్రోహానికి నిదర్శనమన్నారు. ఎస్సీ వర్గీకరణ చేయకుండా బిజెపి నేతలు ఏ ముఖం పెట్టుకుని మాదిగల ఓట్లు అడగడానికి వస్తారని ప్రశ్నించారు. తెల ంగాణలో అత్యధిక జనాభా కలిగి ఉన్న మాదిగలను బిజెపి మోసం చేసి తెలంగాణలో ఎలా అధికారంలోకి వస్తుందో తాము చూస్తామన్నారు. మాదిగలను నమ్మించి మోసం చేసిన బిజెపి మాత్రమే మాదిగలకు ఏకైక రాజకీయ శత్రువు అన్నారు. తీగల ప్రదీప్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మున్నంగి నాగరాజు, విశ్వనాథ్ మాదిగ, గోవింద నరేష్, రుద్రపోగు సురేష్, బొర్ర భిక్షపతి, కందుకూరి సోమన్న, యాతాకుల రాజయ్య, ఏపూరి రాజు, కత్తి వెంకటేశ్వర్లు, యలమర్తి రాము, వడ్డేపల్లి కోటేష్, కొత్తపల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి హాకీ పోటీలకు చిట్యాల యువతి

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన మర్రి యాదగిరి - యశోద దంపతుల కుమార్తె మర్రి కల్పన సీనియర్ జాతీయ స్థాయి మహిళా హాకీ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 15 ను ండి 28 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కాకినాడలో జరగనున్న సీనియర్ మహిళల జాతీయ స్థాయి హాకీ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించనుందని నల్లగొండ హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు కూతురు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఇమామ్ కరీం మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమామ్ కరీం మాట్లాడుతూ క్రమం తప్పకుండా శిక్షణ పొందడం వల్లనే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైందని కల్పన క్రమశిక్షణ గల క్రీడాకారిణి అన్నారు. ఆమె ప్రస్తుతం రామన్నపేట డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతుంది. కల్పన జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల హాకీ అసోసియేషన్ కోశాధికారి భోనగిరి శ్రీనివాసులు, కోచ్ యావర్, సీనియర్ క్రీడాకారులతో పాటు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ధరణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

చిట్యాల, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



ధరణి దరఖాస్తులను పెండింగ్ లేకుండా త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి. వినయ్‌కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంను సందర్శించారు. ధరణి ద్వారా రైతులు చేసుకున్న దరఖాస్తులు పెండింగ్ లేకుండా త్వరగా నివేదికలు పంపాలని ఆయన సూచించారు. ధరణి రిజిస్ట్రేషన్లు షెడ్యూలు ప్రకారం చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ధరణి పోర్టల్‌లో ఏమైనా సమస్యలున్నాయా అని ప్రశ్నించారు. రోజు వారీ షెడ్యూల్ ప్రకారం రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలన్నారు. మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 651లో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా సర్వే చేసి హద్దులు నిర్ణయించాలన్నారు. ప్రభుత్వ భూములను పరిరక్షించాలన్నారు.

## శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

తప్పుడు ధృవపత్రాల జారీ ద్వారా రైతు భీమా సొమ్ము దుర్వినియోగము జరిగడానికి కారణమైన అధికారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని మండలంలోని అక్కెనపల్లి గ్రామ మాజీ ఎంపిటిసి కొమ్ము యాదయ్య కోరారు.సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌డే లో ఆయన ఈ మేరకు దరఖాస్తు చేసుకున్నారు. గ్రామానికి చెందిన నల్ల శంకరయ్య 20.07.2018 రోజున మరణించగా మృతి చెందిన వ్యక్తి కుటుంబ సభ్యులు రైతు భీమా సొమ్మును దక్కించుకునేందుకు 30.08.2018న మృతి చెందినట్లు కార్యదర్శి ద్వారా ధృవపత్రాలను తయారుచేయించి తప్పుడు సమాచారంతో భీమా మొత్తాన్ని నామినీకి అందేలా చేశారు కావున సదరు అధికారిపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు చేపట్టాలని కోరారు.

## ఆర్థిక సహాయం అందజేత

నిడమనూరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

మండల పరిధిలోని వెనిగండ్ల గ్రామానికి చెందిన గాదె కృష్ణ రమణ దంపతుల చిన్న కుమారుడు హేమంత్ తలసేమియా వ్యాధితో బాధపడుతున్నాడు. విషయాన్ని తెలుసుకున్న ఎకె ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్‌కుమార్ తక్షణ సహాయం కింద మంగళవారం రూ. 5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో తమ ఫౌండేషన్ ద్వారా తగు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

# కంటి వెలుగు శిబిరాలను పరిశీలించిన కమీషనర్

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

పట్టణంలో మూడవ విడతలో భాగంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాలను మున్సిపల్ కమీషనర్ కెవి రమణాచారి మంగళవారం తనిఖీ చేశారు. పట్టణంలోని 3, 6, 23, 27, 34, 47 వార్డులలో ఏర్పాటు చేసిన శిబిరాలలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ సిబ్బంది సూచించారు. 3వ వార్డులో కంటి వెలుగు శిబిరం వద్ద మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు. 6వ వార్డులో రోడ్డు నిర్మాణం సరిగ్గా లేనందున మొరం పోసి రోడ్డు నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలన్నారు. ఎక్కడా కూడా శానిటేషన్ పనులకు ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట డిఇలు అశోక్, నర్సింహారెడ్డి, ఎసిపి నాగిరెడ్డి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ ముర్తుజా, శంకర్, మెప్మా, శానిటేషన్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత ఎన్‌పిడి మందుల కిట్లను సద్వినియోగం చేసుకోండి

## .....ఎంపిపి బాలాజి నాయక్

*అడవిదేవులపల్లి,14ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

ప్రజా ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఉచితంగా పంపిణిచేస్తున్న ఎన్సీడి మందుల కిట్లను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి బాలాజి నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని డిస్పెన్సరీ ఆరోగ్య కేంద్రంలో ఉచిత మందుల కిట్ల పంపిణి కార్యక్రమాన్ని ఆయన చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలజినాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న మధుమేహ, బిపి పేషంట్లకు ప్రభుత్వ ఆసుపత్రినుండి ఉచితంగా మందులను ఇవ్వడం జరగుతుందని తెలిపారు. ఈ మందులను ఎన్సీడి కిట్ బ్యాగులలో ఏర్పాటు చేయడం జరుగుతుందని,ప్రతి ఒక్కరికి ఉపయోగపడే విదంగా బ్యాగులో మూడుపూటలా మందులు వేసుకునేందుకు అనువుగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వీటి ద్వారా సులువగా మందులు వాడుకోవడానికి వీలుగా ఉంటుందని ,ప్రభుత్వం ఆరోగ్య శాఖ ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో బండి వెంకటేశ్వర్లు, వైద్యాధికారులు సిహెచ్ ఉపేందర్,సయ్యద్‌అజహర్, ,సిహెచ్‌వో షాహెద్, ఏఎన్ఎం జానకి,ఆశావర్కర్లు , ప్రజలు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్



ఉపేందర్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరో 2రోజులు మాత్రమే నిర్వహించబడుతుందని ఆతరువాత ఈనెల 17వ తేదీనుండి బాల్నేపల్లి కంటివెలుగు కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా కంటి సమస్యలు పరిష్కరించి కంటి అద్దాలు ఇవ్వడం జరగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం అడవిదేవులపల్లి గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

# అత్యాధునిక ఫ్యూచర్స్‌తో న్యూస్కూటర్ జూమ్ 110 సిసి వాహనం

## .... ప్రారంభించిన సిఐ ఆదిరెడ్డి

*నల్లగొండ అర్బన్,14ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

హీరో న్యూ స్కూటర్ జూమ్ 110సిసి వెహికిల్‌లో అత్యాధునిక ఫ్యూచర్స్‌తో అన్ని సౌకర్యాలతో వినియోగదారులకు అందుబాటులోకి వచ్చిందని సిఐ ఆదిరెడ్డి అన్నారు.స్థానిక హీరో వెంకటరమణ మోటార్స్‌లో న్యూ స్కూటర్ జూమ్ 110సిసి వెహికిల్‌ను ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికి అన్ని హంగులతో హీరో కంపెనీవారు ఈ వాహనాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారని, ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. హీరో వెంకటరమణ మోటార్స్‌అధినేత గట్టు వెంకన్న మాట్లాడుతూన్యూ స్కూటర్ జూమ్ 110సిసి వెహికిల్‌లో అత్యాధునిక ఫ్యూచర్స్ ఉన్నాయని ,ఈ వాహనం అన్ని వయసులవారికి అనుకూలంగా ఉంటుందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం




చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో షోరూం అధినేత గట్టు రామ్మోహన్, సేల్స్ మేనేజర్ సైదులు, రమ్య, పద్మాకర్; రామలింగం, అనిల్,ఆలీ, సాయి, జెలేందర్ , తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ భారత్ హెల్త్ మేళా

*చింతపల్లి,14ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

ఆజాద్‌కా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఆయుష్మాన్ భారత్ హెల్త్ మేళాను ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారిణి డాక్టర్ శ్రీదేవి మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె శారీరక, మానసిక ఆరోగ్యానికి మెడిటేషన్ ప్రాముఖ్యతను,రక్త హీనతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిదంగా ర్యాలీలో ప్రజలకు దీర్ఘకాలిక వ్యాదులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్టికాహారం, శారీరక వ్యాయామం,ధాన్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని, తాము ఆరోగ్యంగా ఉంటూ ఇతరులకు అవగాహన కల్పించాలని అన్నారు. పరిసరాల పరిశుభ్రత, పౌష్టికాహారం, వ్యాయామం, వ్యక్తిగత పరిశుభ్రత,తదితరాలపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అదేవిదంగా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని




అలవర్చుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ విజయ, జయ, పద్మ, అశ్విని, వైద్య సిబ్బంది, పాఠశాల ప్రధానోపాద్యాయులు, ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటంకాలు ఎన్ని ఎదురైనా అభివృద్ధిలో తగ్గేదలేదు;

## స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

*రామన్నపేట, ఫిబ్రవరి14 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో మాదిరిగా అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశమంతా అమలవ్వాలని, ఎన్ని ఆటంకాలు ఎదురైనా అభివృద్ధిలో ఎక్కడా తగ్గేదిలేదని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య స్పష్టం చేశారు. మంగళవారం మండలంలోని ఇస్కిళ్ల, ఉత్తటూరు, జనంపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఉత్తటూరు గ్రామంలో 20లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతనగ్రామపంచాయితీ భవనానికి శంకుస్థాపన చేయగా, అదే గ్రామంలో 5లక్షల వ్యయంతో పూర్తి చేసిన సి.సి రోడ్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో సి.సి రోడ్ల నిర్మాణాలకు, డ్రైనేజీల ఏర్పాటుకు లక్షలాది రూపాయలు కెటాయించినట్లు, ఇస్కిళ్ల–ఉత్తటూరు రోడ్డు మరమ్మత్తు పనులకు 15లక్షలు మంజూరు చేసినట్లు, గ్రామంలో ఎల్లమ్మగుడి నిర్మాణం కోసం స్వంతంగా లక్ష రూపాయలను ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం పట్టణానికి చెందిన బొడ హర్షవర్ధన్ ఇటీవల అనారోగ్యానికి గురికాగ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసేపత్రిలో చికిత్స పొంది సి.యం రిలీఫ్‌ఫండ్ కోసం దరఖాస్తు



చేసుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సహకారంతో మంజూరైన 3లక్షల రూపాయల చెక్కును మంగళవారం బాదిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి కన్నెబోయిన జ్యోతిబలరాం, సింగిల్‌విండో చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, సర్పంచులు బందెల యాదయ్య, రేఖ యాదయ్య, ఎ.పి.టీ.సిలు వేమవరం సుధీర్‌బాబు, టీఆరెస్ మండల అద్యక్షులు మందడి ఉదయ్‌రెడ్డి, నాయకులు నక్కా యాదయ్య, పోచబోయిన మల్లేశం, బొంత పాండు, నక్కా నరెందర్, మేడబోయిన కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన చైర్మన్ మందడి



*నల్లగొండ అర్బన్,14ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

నల్లగొండ పట్టణ పరిధిలోని 14వ వార్డు మర్రిగూడలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండవవిడత కంటివెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి మంగళవారం డిఎంహెచ్‌వో కొండల్‌రావు, కౌన్సిలర్లు ఊట్కూరి వెంకట్‌రెడ్డి బొజ్జ శంకరయ్యలతో కలిసి ప్రారంభించారు.కంటివెలుగు కార్యక్రమం ద్వారా కంటిచూపు మెరుగు పరుచుకోవాలని కోరారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకుని ఉచితంగా కళ్ల అద్దాలు పొందాలన్నారు.

# గుడి నిర్మాణాన్ని స్థలం కేటాయించాలి

## .....తహసీల్దార్‌కు వినతి

*చింతపల్లి,14ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



గిరిజనుల ఆరాధ్యదైవమైనసంత్ శ్రీసద్గుర శ్రీ సేవాలాల్,జగదంబమాత దేవాలయ నిర్మాణానికి మండల కేంద్రంలో స్థలం కేటాయించాలని వివిద గ్రామాలప్రజాప్రతినిధులు, గ్రామస్తులు మంగళవారం స్థానిక తహసీల్దార్‌కు,సర్పంచ్ ముచ్చర్ల యాదగిరికి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందించినవారిలో ధైర్యపురి సర్పంచ్ బాల్‌సింగ్ నాయక్, దేనియతండా సర్పంచ్ సుజాత కొండల్‌నాయక్, మాజి సర్పంచ్ బిచ్చ నాయక్, జరుపుల తండా సర్పంచ్ నిర్మల రాజునాయక్, బోత్య తండా సర్పంచ్ దీప్లాల్ నాయక్, ప్రశాంతపురి తండా సర్పంచ్ బంగారి జగన్ నాయక్, నసర్లపల్లి వార్డు మెంబర్ రామావత్ మాలాజి నాయక్, రమావత్ మహేష్ నాయక్, రమేష్‌నాయక్, కొర్ర హేమునాయక్, మోహన్ నాయక్ ,తదితరులు ఉన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

*తిప్పర్తి,14ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



ప్రతి అభివృద్ధి పథంలో ముందుండేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి చేపట్టి అమలు చేస్తుందని జిల్లా పరిషత్ ఫ్లోర్‌లీడర్ పాశం రామ్‌రెడ్డి, , తిప్పర్తి ఎంపిపి నాగులవంచ విజయలక్ష్మి లింగారావు అన్నారు. మంగళవారం తిప్పర్తి మండల కేంద్రంలోని మర్రిగూడెం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా స్థానిక సర్పంచ్ పోకల సతీష్, మండల వైద్యాధికారి అనూష, డాక్టర్ ప్రధీప్‌లతో కలిసి వారు కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ కంటివెలుగు కార్యక్రమాననఇన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిదంగా గ్రామంలో జరగుతున్న అభివృద్ధి పనులను పలు బజార్లలో స్థానిక సర్పంచ్ పోకల సతీష్‌తో కలిపి పరిశీలించారు. అదేవిదంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను,విద్యార్థుల సౌకర్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొత్త శ్రీశైలం, మార్పాక కొండయ్య,బొంగరాల అంజయ్య, జాకటి మోష, పోకల వెంకన్న, మహేష్, కొత్త శ్రీశైలం, వడ్డేపల్లి రమాదేవి, శ్రీరాములు, దాసరి సైదులు, కొత్త మల్లేశ,ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు క్యాలెండర్ ఆవిష్కరణ

చొప్పదండి (ప్రభాతవార్త):



మండల పరిధిలోని కొలిమికుంట గ్రామంలో మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు తోట రాజన్న పటేల్ ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చల్ల క్రిష్ణ పటేల్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షులు సత్తు శ్రీను పటేల్, మాజీ అధ్యక్షులు సత్తు నర్సయ్య పటేల్, సత్తు వెంకన్న పటేల్, మల్యాల మహేందర్ పటేల్, ఎంపిటిసి సభ్యులు తోట కొటేష్ పటేల్, ఉపసర్పంచ్ సత్తు తిరుపతి పటేల్, వార్డు సభ్యులు సత్తు తిరుపతి పటేల్ సత్తు పర్శరాం పటేల్, సత్తు శ్రీను పటేల్, సత్తు లక్ష్మయ్య పటేల్, సత్తుహరీష్ పటేల్, మల్యాల రమేష్ పటేల్, ఆవుల సాగర్ పటేల్, గాండ్ల జలపతి పటేల్ పాల్గొన్నారు.

## పులికి గౌడ సంఘ సభ్యుల సత్కారం

రామడుగు (ప్రభాతవార్త):



మండలంలోని గోపాల్‌రావుపేట గౌడ సంఘం ఆధ్వర్యంలో జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం నుంచి బంగారు పథకాన్ని సాధించిన చిప్పకుర్తి గ్రామానికి చెందిన పులి ఆంజనేయులు గౌడ్‌ను మంగళవారం శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు కొండ వెంకటయ్య గౌడ్, ఉపాధ్యాక్షులు సుద్దాల మల్లేశం గౌడ్, డైరెక్టర్లు సంఘం నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రికి ముస్తాబవుతున్న శ్రీ మహాదేవ లింగేశ్వర దేవాలయం

**-- ఉత్సవ కార్యక్రమాల కరపత్రం విడుదల చేసిన మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి**

జమ్మికుంట, (ప్రభాత వార్త):



జమ్మికుంట మున్సిపల్ పరిదిలోని ఆబాది జమ్మికుంటలో ఉన్న పురాతన శ్రీ మహాలింగేశ్వర దేవాలయంలో మహ శివరాత్రి ఉత్సవాలకు కమిటి సభ్యులు ఘనంగా ఏర్పాటు చేస్తున్నారు. ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ముద్రించిన ఉత్సవాల కార్యక్రమాలతో కూడిన కరపత్రాన్ని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ఆవిష్కరించారు. ఎంతో మహిమ కలిగిన ఈ పుణ్యక్షేత్రంలో ప్రతి సంవత్సరం మహ శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. స్వయంభుగా ఆ పరమేశ్వరుడు వెలిసిన ఆలయంగా గుర్తింపు పొందిన ఈ దేవాలయంలో భక్తులు ప్రతి మహ శివరాత్రికి వేల సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేయడం జరుగుతుందని చైర్మన్ అన్నారు. ఫిబ్రవరి నెల 15వ తేది నుండి 19 వ తేది వరకు జరిగే ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటి సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు రావికంటి సదాశివుడు, కౌన్సిలర్లు దయ్యాల శ్రీనివాస్, భోగం వెంకటేష్, ఆలయ కమిటి సభ్యులు దిటి ధర్మేందర్, కోరే సతీష్, పంజాల అనిల్, కొమ్ము రాజు, దయ్యాల సదానందం తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆమడ దూరంలో ఓదెల శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయం

**-- ఓదెల మల్లన్న గుడికి సిఎం కేసీఆర్ 100 కోట్లు కేటాయించాలి**

**-- మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య**

ఓదెల, (ప్రభాత వార్త):

ఓదెల మల్లన్న గుడికి సిఎం కేసీఆర్ 100 కోట్లు కేటాయించాలని పెద్దపల్లి మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ కోరారు. ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ దగ్గర అఖిలపక్షం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ.... రేపు ఉద్యమ రథసారధి, సిఎం కేసీఆర్ ఉమ్మడి కరీంనగర్ కు వస్తున్న సందర్భంగా ఓదెల శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయానికి నిధులు కేటాయించాలని,



ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గల కొండగట్టు అంజన్న ఆలయం, వేములవాడ రాజన్న ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయించడం హర్షనీయం అన్నారు. అలాగే అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉన్న పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దేవాలయం అభివృద్ధికి 100 కోట్లు కేటాయించాలని ఉద్యమం ఉధృతంగా జరుగుతున్న సందర్భాల్లో జిల్లాలో ప్రతి ఉద్యమం మల్లన్న గుడి నుండి ప్రారంభమైందని వారన్నారు. రైలు మార్గం ఉన్నందున భక్తులు, ఇతర రాష్ట్రాల నుండి అధికంగా వస్తున్నారని వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రం వచ్చి 9 సంవత్సరాలు గడుస్తున్న గుడి అభివృద్ధికి నోచుకోలేక కపోవడం చాలా బాధకరమని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడైనా స్పందించి మల్లిఖార్జున స్వామి ఆలయ అభివృద్ధికి తక్షణమే వంద కోట్లు కేటాయించి ఓదెలమల్లన్న అభివృద్ధికి నిధులు కేటాయించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, చంద్రయ్య, శంకర్, నరసింహ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్, డీ వార్మింగ్ పై అవగాహన ర్యాలీ

జమ్మికుంట రూరల్, (ప్రభాత వార్త):

వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సనా జవేరియా ఆధ్వర్యంలో హెల్త్ మేళాలో భాగంగా వావిలాల గ్రామంలో పాఠశాల విద్యార్థులతో కలిసి ఆరోగ్య శాఖ సిబ్బంది క్యాన్సర్, డి వార్మింగ్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ సన జవేరియా మాట్లాడుతూ... ఆరోగ్యకరమైన అలవాట్లతో క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని అన్నారు. జీవనశైలి మార్పులు, రెగ్యులర్ చెకప్‌లు, ముందస్తుగా గుర్తించడం, చికిత్స చేయడం గురించి కొంచెం అవగాహన ఉంటే ప్రపంచ వ్యాప్తంగా ఈ మరణాలలో 40 శాతం నివారించవచ్చునని తెలిపారు. అనేక రకాల క్యాన్సర్‌లను ముందుగానే గుర్తిస్తే సమర్థవంతమైన చికిత్స ద్వారా నయం చేయవచ్చునని అన్నారు. వాస్తవానికి, ప్రమాద కారకాలను నివారించడం, నివారణ వ్యూహాలను అమలు చేయడం ద్వారా ప్రస్తుతం 30 - 50 శాతం క్యాన్సర్‌లను నివారించవచ్చునని, ఆరోగ్య కరమైన అలవాట్లతో క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చునని పేర్కొన్నారు. పొగాకు వాడకండి, పండ్లు కూరగాయాలు పుష్కలంగా తినండి, ప్రాసెస్ చేసిన మాంసాలను పరిమితం చేయండి, ఆరోగ్యకరమైన బరువును నిర్వహించండి. శారీరకంగా చురుకుగా ఉండండి. నులిపురుగుల వల్ల వచ్చే వ్యాధులు వాటి నివారణ పిల్లలు ఏ విధంగా శుభ్రంగా ఉండాలి



అనే తదితర అంశాలపై పిల్లలకు అవగాహనకల్పించారు. ఈ అవగాహన ర్యాలీలో వైద్యాధికారి డాక్టర్ సన జవేరియా, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శంకర్ రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, ఆరోగ్య శాఖ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాజారంలో ఆరోగ్య మేళ అవగాహన సదస్సు

మల్యాల, (ప్రభాత వార్త):



మల్యాల మండలం రాజారం ఆరోగ్య ఉప కేంద్రంలో మంగళవారం ఆరోగ్య మేళను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి రవి శంకర్ మాట్లాడుతూ.... టిబి, లెప్రసీ, క్యాన్సర్ వ్యాధులను నియంత్రణ, నివారణ పద్ధతులపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే సైక్లింగ్ చేయాల్సిన ఆవశ్యకత ఉందని, విద్యార్థుల స్థాయి నుండి పెద్దల వరకు వ్యాయామం, సైక్లింగ్ అవలవర్చుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులచే సైక్లింగ్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప కేంద్రం ఏఎన్ఎం జె. శైలజ రాణి తో పాటు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

మల్యాల, (ప్రభాత వార్త):




మల్యాల మండల కేంద్రానికి చెందిన ఓటర్‌కారి శేఖర్ అనే యువకుడు ఇటీవల తీవ్ర అనారోగ్యంతో మృతి చెంది, అతని కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో ఉండగా మంగళవారం వారి కుటుంబ సభ్యులకు 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మండల కేంద్రంకు చెందిన గుండేటి రవితేజ, సంతోష్‌లు అందజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన శేఖర్ అనారోగ్యంతో అప్పుల పాలై కుటుంబం అనేక అవస్థలు పడడంతో నగదు సహాయాన్ని అందజేసినట్లు వారు పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డిని గజమాలతో సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

జమ్మికుంట రూరల్, (ప్రభాత వార్త):

ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా నియమితులైన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పర్లపల్లి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా గజమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కౌశిక్ రెడ్డి భవిష్యత్తులో కేసీఆర్ ఆశీస్సులతో ఇంకా ఎన్నో ఉన్నతమైన పదవులు చేపట్టాలని కోరుకుంటూ కౌశిక్ రెడ్డికి హుజురాబాద్



నియోజకవర్గ ప్రజలు ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పర్లపల్లి అశోక్, కనవేన నాగరాజు, రాచపల్లి ప్రశాంత్, సముద్రాల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం

*కోదాడ రూరల్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*

ప్రజల ఆరోగ్యానికి తెలంగాణ ప్రభుత్వం పూర్తి భరోసానిస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అనా న్నరు. మంగళవారం పట్టణంలోని ఎస్ఆర్ఎం స్కూల్‌లో అర్బన్ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన దీర్ఘకాలిక వ్యాధులు బిపి, షుగర్ వంటి వ్యాధులకు ఎన్‌సిడి కిట్స్‌ను రోగులకు పంపిణీ చేసే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల కాలంలో ఖరీదైన వైద్యం పేదలకు అందని ద్రాక్షగా ఉండేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజల ఆరోగ్య రక్షణ లక్ష్యంగా వైద్య రంగంలో అనేక పథకాలను ప్రవేశపెడుతున్నారన్నారు. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకంతో వేలాది రూపాయలను మంజూరు చేసి కార్పోరేట్ వైద్యం అందిస్తూ పేదలకు ప్రాణాలకు భరోసా ఇస్తున్నారనా న్నరు. గత ప్రభుత్వాల హయాంలో గ్రామాల్లో వైద్యశాల లేక సమయానికి వైద్యం అందక అనేక మంది ప్రాణాలు కోల్పోయారని నేడు ప్రభుత్వం పల్లెల్లో, పట్టణాల్లో పల్లె దవాఖానా, బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేసి వైద్యులను అందుబాటులో ఉంచి సత్వర వైద్యం అందిస్తుందన్నారు. అన్ని రకాల వైద్య సేవలను పుట్టిన పసి బిడ్డ నుండి వృద్దులకు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ కోట చలం, ఎంపిపి కవితారెడ్డి, డాక్టర్ కళ్యాణ్‌చక్రవర్తి, వీరేంద్రనాథ్, యాతాకుల మధుబాబు, స్థానిక కౌన్సిలర్ కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్, చందు నాగేశ్వరరావు, కందుల కోటేశ్వరరావు, మైసా రమేష్, మదార్, అపర్ణ వెంకట్, సాధిక్, కాటంరెడ్డి ప్రసాద్‌రెడ్డి, సంపెట ఉపేందర్, తాజ్, రంగారావు, బత్తుల ఉపేందర్, డాక్టర్లు, వైద్య సిబ్బంది, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో గ్రామాలకు మహర్దశ

## నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా

## ఎమ్మెల్యే రవీంద్రకుమార్

*కొండమల్లేపల్లి,14ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో గ్రామాలకు మహర్దశ వచ్చిందని దేవరకొండ శాసన సభ్యులు, నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం ఊరు మన ప్రభుత్వం, మన పథకాలు కార్యక్రమంలో భాగంగా కొండమల్లేపల్లి మండలం కొత్త బావి గ్రామంలో రూ.25ల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌కు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు,గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీరు అందిస్తుందని అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని తెలిపారు. ప్రతి నెల పల్లె ప్రగతికింద నిధులను మంజూరు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని , సిఎం కెసిఆర్ వచ్చాక ఆసరా పెన్షన్లు, నిరంతర విద్యుత్, షాధిముబారక్ ,కళ్యాణలక్ష్మి వంటి సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని తెలిపారు. తెలంగాణలో అన్ని వర్గాలకు మంచి చేయడమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం అని , దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలు ఇవాళ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్నాయని రవీంద్రకుమార్ పేర్కొన్నారు.రైతులకోసం అందజేస్తున్న రైతు భీమా, రైతు బంధు,ఉచిత విద్యుత్ తదితర పథకాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించాలని కార్యకర్తలను కోరారు.అదేవిదంగా గ్రామాలలో నిరిమస్తున్న వైకుంఠదామాలు, , పల్లె ప్రకృతి వనాలు, సిసి రోడ్ల నిర్మాణం ,చెత్త సేకరణకు ట్రాక్టర్లు ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు.నిరుపేదలకు కార్పోరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, జెడ్‌పిటిసి సలహాదారు పసునూరి యుగేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమావత్ దస్రునాయక్, మాజి ఎంపిపి మేకల శ్రీనివాస్ యాదవ్, స్థానిక సర్పంచ్ జబ్బు యాదయ్య, ఎంపిటిసి రాణిరాజు, గంధం సురేష్, ఉప సర్పంచ్ చంద్రయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు రాజమోని యాదయ్య, రావుల సత్యనారాయణ, రమావత్ తూలిసిరామ్,ముడావత్ పాండు, బోడపల్లి కృష్ణ, రమావత్ భీమ్ సింగ్,రమావత్ రాములు, జాగ్రు, బవోజి, శంకర్‌నాయక్, నేనావత్ బద్రు, కృష్ణ, అధికారులు పాల్గొన్నారు.



## ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

# పకడ్బందీగా నిర్వహించాలి

## అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్

*సూర్యాపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:*



జిల్లాలో జరిగే ఇంటిర్ ప్రాక్టికల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున అన్ని కేంద్రాలలో నిరంతరం విద్యుత్, శానిటేషన్, త్రాగునీరు, పిస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్స్ తప్పక అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్‌డిఓలు రాజేంద్రకుమార్, కిషోర్‌కుమార్, వెంకారెడ్డి, డీఈఓ అశోక్, డీఐఓ కృష్ణయ్య, డీఎస్‌పీ నాగభూషణం, డీఐఓ డా. వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ రామనుజుల రెడ్డి, పోస్టల్ విద్యుత్, మెడికల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ సమీక్ష

*చిట్యాల, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*



మున్సిపాలిటీలో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై మున్సిపల్ కమీషనర్‌తో సమీక్షించారు. సమీకృత కూరగాయల మార్కెట్, మాంసం మార్కెట్ నిర్మాణ పనులు వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. వైకుంఠదామాలు మొత్తం మూడు మొదలుపెట్టగా ఒకటి పూర్తి చేశామన్నారు. పట్టణ ప్రగతి కింద ఒకటి, స్పెషల్ గ్రాంట్ కింద మరొకటి పనులు పురోగతిలో ఉన్నట్లు కమీషనర్ కలెక్టర్‌కు తెలిపారు. వార్డుకు ఒకటి చొప్పున 12 వార్డుల్లో పట్టణ ప్రగతి ట్రీ పార్కులు ఏర్పాటు చేయడానికి పనులు చేపట్టగా ఆరు వార్డుల్లో పూర్తి చేసినట్లు, మిగిలిన ఆరు వార్డుల్లో స్థలాన్ని గుర్తించినట్లు కలెక్టర్‌కు వివరించారు. నర్సరీల ఏర్పాటుకు కలెక్టర్ కమీషనర్‌కు పలు సూచనలు చేశారు.

# శివరాత్రికి ముస్తాబవుతున్న వాడపల్లి సంగమక్షేత్రం



*దామరచర్ల ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*

ఈనెల 18వ తేదీన రానున్న మహాశివరాత్రి పర్వదినానికి మండలంలోని వాడపల్లి వద్ద ఉన్న పవిత్ర సంగమక్షేత్రంలోని దేవాల యాలు సర్వాంగ సుందరంగా ముస్తాబయా య్యి. పవిత్ర కృష్ణా-మూసీ, ముచికుందా నదుల సంగమక్షేత్రంలో అగస్త్య మహాముని కరకములచే శివకేశవులకు ప్రతీకగా ఏర్పడిన శ్రీమీనాక్షి అగస్త్యేశ్వరస్వామి, శ్రీలక్ష్మినర్సిం హస్వామి ఆలయాలను దర్శించుకునే ందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి వేల సంఖ్యలో భక్తులు తరలి వస్తారు. సకల సౌకరా ్యలతో ఆలయ కమిటి అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తునా ్నయి.

ఆలయాల పురాణ ప్రాశస్త ్యం..

పూర్వం అగస్త్య మహాముని భూలోకంలో ధర్మసంస్థాపనార్థం శివకేశవులను కావడి యందు మోస్తూ ఒకానొక సాయం సంధ్యవేళ ఈ సంగమక్షేత్రానికి చేరుకున్నాడని కావడిని ఒక పిల్లవానికి అప్పగించి తాను సంధ్య వార్చుకొని వస్తానని ఎట్టి పరిస్థితుల్లో కావడి కింద పెట్టవద్దని తెలిపి నదిలో స్నానమాచరించేందుకు వెళ్లగా కొద్ది సమయం తర్వాత ఆ పిల్లవాడు కావడి బరువు మోయలేక అక్కడే వదిలివెళ్లాడు. ఆపై అక ్కడకు వచ్చిన అగస్త ్యడు ఆ కావడిని తిరిగి పైకి లేపేందుకు ప్రయత్నించగా వీలు కాకపోగా ఆకాశవాణి ద్వారా పవి త్రమైన ఈ స్థలంలోనే తాము ఉండదలిచామని వినిపించడంతో శివునికి ప్రతీకగా మీనాక్షి సమేత అగస్త్యేశ్వరస్వామిని, విష్ణువుకు ప్రతీకగాశ్రీలక్ష్మి సమేత నర్సింహస్వామి మూల విరాట్‌లను ప్రతిష్టించినట్లు పురాణ గాథ తెలుపుతుంది. నేటికి కనిపిస్తున్న శివ కేశవుల మహత్యం.. శివాలయంలోని మూల విరాట్‌నుండి ఏ కాలంలోనైనా ఎంత తోడినా దోసిలి నీళ్లు ఉద్భవిస్తూ ఉండటం నేటికి గమనించవచ్చు. అదేవిదంగా లక్షి ్మనర్సింహస్వామి ఆలయంలో



మూలవిరాట్‌కు ఎదురుగా ఉన్న దీపపు స్తంభంలోని రెండు దీపాలలో పైన దీపం కదులుతూ ఉండగా కిందివైపు ఉన్న దీపం మాత్రం నిశ్చలంగా ఉండటం గమనార్హం., స్వామివారి నాసికకు ఎదురుగా ఉన్న దీపం కదులుతూ ఉండటం, స్వామి ఉచ్వాస, నిశ్వాసలకు నిదర్శనంగా భక్తులు భావిస్తారు. ఈ కాలంలో కూడా ఇంతటి మహమాన్విత ఆలయాలు భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతుండటంతో పవిత్ర పుణ్య దినాలలో రెండు తెలుగు రాష్ట్రాల నుండి వేలాదిగా భక్తులు తరలి వచ్చిపుణ్యస్నానాలు ఆచరించి స్వామివార్లను దర్శించుకుంటారు. ఈ క్షేత్రానికి రోడ్డు, రైలు మార్గం సమీపంలో ఉండటంతో భక్తులు భారీగా తరలివస్తారు. ఇంతటి మహిమాన్విత క్షేత్రం శివరాత్రికి ముస్తాబైంది.